మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల/నారాయణపేట





వందే భారత్ రైలును జెండా ఊపి ప్రారంభిస్తున్న డికె అరుణ

# వందేభారత్‌కు ఘన స్వాగతం

- దేశ చరిత్రలో వందేభారత రైలు మరొకటి లేదు
- విమానంలో ఉన్న సౌకర్యాలు వందే భారత్ రైల్లో ఉన్నాయి..
- బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ



రైల్లో ప్రయాణించిన డికె అరుణ

**గద్వాల ప్రతినిధి, సెప్టెంబరు24 ప్రభాతవార్త:** ప్రధానమంత్రి నరేంద్రమోడీ వర్చు వల్‌గా 9 వందే భారత్ రైళ్లను ప్రారంభించారు. అందులో భాగంగా మొట్టమొదటి పాలమూరు జిలాకు వస్తున్న సందర్భంగా స్వాగతిస్తూ గద్వాలకు అదే రైల్లో ప్రయాణించి గద్వాల నుండి కర్నూలు బయలుదేరిన వందేభారత్ రైలును బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ జెండా ఊపి ప్రారంబించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ త్వరలో గద్వాలలో వందే భారత్ రైలును ఆపేందుకు అధికారులను కోరడం జరిగిందని అన్నారు. సామాన్య దేవునికి విమానం ఎక్కే పరి స్థితి ఉండదని అంతకంటే అద్భుతంగా విశాలంగా వందే భారత్ రైలులో అంత కంటే ఎక్కువ వసతులు, సౌకర్యవంతంగా ఉంటుందని అన్నారు. అందరికి అందు బాటులోఉండాలని వందేభారత్ రైళ్లమార్గాలు,అభివృద్ధి పనులునరేంద్రమోడీ నాయకత్వంలో చాలా వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. ప్రజలకు, ఉద్యోగులకు,వ్యాపారులకుసమయం కలిసివస్తుందని అన్నారు.ప్రధానమంత్రి నరేంద్రమోడీ రైల్వేలోఎన్నో మార్పులుతెచ్చారని ప్రపంచస్థాయిలోఆధునీకరణ చేశారని అన్నారు.

## ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి

### -రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి



**కల్వకుర్తి, సెప్టెంబర్24 ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలవర్చు కోవాలని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. కల్వకుర్తి పూర్వప నియోజక వర్గంలోని కల్వకుర్తి, ఆమనగల్లు మున్సిపాలిటి కేంద్రాల్లో ప్రతిష్ఠించిన గణనాథులను రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా గోలి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలంతా పండుగలను ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు గణనాథుడిని పూజించాలని, ఈ యేడాది పాడి పంటలతో రైతులు సుఖ సంతోషాలతో మెలుగాలని వేడుకున్నారు. అనంతరం ఆయా మండపాల వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఉత్సవ కమిటీ సభ్యులు గోలి శ్రీనివాస్‌రెడ్డితో పాటు పలువురిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, మాజీ మున్సిపల్ చైర్మన్ రాచోటి శ్రీశైలం, వెల్దండ మండల సింగిల్‌విండో డైరెక్టర్ నాగులునాయక్, పెద్దాపూర్ గ్రామ సర్పంచ్ గోరటి శ్రీనివాస్, పలువురు నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి,తిరుపతయ్య,శివ,సతీష్, సుమన్‌నాయక్, గోపి, శివకుమార్, హర్ష,చింటూ,రాఘవేందర్, వస్పూల, గుర్వయ్య, రాజు, అశోక్, మల్లేష్, కార్తీక్, గణేష్, రాకేష్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## భారత్ సాంప్రదాయాలకు పుట్టినిల్లు..



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న బృంగి ఆనంద్‌కుమార్

**కల్వకుర్తి, సెప్టెంబర్24 ప్రభాతవార్త:** ఆచారాలకు, సాంస్కృతి, సాంప్రదాయాలకు పుట్టినిల్లు మన భారతదేశమని బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ అన్నారు. కల్వకుర్తి పట్టణంలోని పలు కాలనీల్లో ఏర్పాటు చేసిన గణనాథుల వద్ద కౌన్సిలర్లు సూర్యప్రకాష్‌రావు, గోరటి శ్రీనివాసులుతో కలిసి బీఆర్ఎస్ నాయకులు బృంగి ఆనంద్‌కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బృంగి ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ సర్వజన హితం కోసం ఆచార సాంప్రదాయాలను కొనసాగిస్తూ తరాల నుంచి నేటి వరకు దైవ చింతనతో మెలిగితే ప్రతి ఒక్కరు సన్మార్గంలో నడిచే విజ్ఞానవంతులుగా పునీతులవుతారని ఆయన తెలిపారు. అనంతరం భక్తులకు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న భక్త బృందం సభ్యులకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఉత్సవ కమిటీ సభ్యులు బృంగి ఆనంద్‌కుమార్‌తో పాటు పలువురు సభ్యులను సన్మానించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ఏజాస్, నాయకులు వెంకటేష్, దున్న సురేష్, శివ తదితరులు ఉన్నారు.

## చెక్ డ్యామ్‌ను పరిశీలించిన డిసిసి అధ్యక్షులు



చెక్‌డ్యాంను పరిశీలిస్తున్న జిఎంఆర్

**చిన్నచింతకుంట, సెప్టెంబరు24 ప్రభాతవార్త:** మండల కేంద్రం సమీపంలో ఊకచెట్టు వాగుపై నిర్మించిన వంతెనకింద చెక్‌డ్యామ్ నిర్మాణం వల్ల పలు కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మధుసూదన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని 1,2,3,4 కాలనీల ప్రజలతో కలిసి చెక్ డ్యాంను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చెక్‌డ్యాం వల్ల తమకు ఉపయోగం లేకపోగా స్మశానంలోకి నీరుచేరి తమ పరిసరాల్లో శవాల దుర్వాసన వెదజల్లుతోందని వాపోతున్న ఆయా వార్డుల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. స్మశాంలోకి నీటిఊట చేరి వాగుద్వారా గ్రామానికి వచ్చే తాగునీరు రంగుమారి అనారోగ్యం పాలవుతున్న మండల కేంద్ర ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చెక్‌డ్యాం తొలగించాలని పలుమార్లు గ్రామసభలో ప్రస్తావించిన ప్రజానీకం గోడును పట్టించుకోలేదన్నారు. చెక్‌డ్యాం వల్ల కలుగుతున్న ఇబ్బందులపై తమగోడు జిఎంఆర్ ముందు వెళ్లబోసుకున్నారు. చెక్‌డ్యాం తమ పరిసరాల నుండి తొలగించడం కానీ, నీటిని ఖాళీ చేయించడం గాని చేయాలని, 1,2,3,4 కాలనీల ప్రజలు డిమాండ్ చేస్తున్నారన్నారు.స్థానిక ఎమ్మెల్యే ముందస్తు ప్రణాళిక లేకుండా ఇసుక దోపిడి, కమిషన్ల కోసం చెక్‌డ్యాం నిర్మించడం వల్ల 10 కోట్లు గంగపాలయ్యాయన్నారు. చెక్‌డ్యాం పరిశీలనకు వెళ్తున్న సందర్భంలో పరిసరాలలో పూర్తిగా దుర్వాసన వెదజల్లుతోంది. ఈ సందర్భంగా చెక్‌డ్యాం కారణంగా నీట మునిగిన స్మశానాన్ని పరిశీలించిన జిఎంఆర్ స్మశానంలో చెక్‌డ్యాం నిర్మించొద్దని పలుమార్లు విజ్ఞప్తి చేసిన పట్టించుకోకుండా చెక్‌డ్యాం నిర్మించారని, దాని కారణంగా స్మశానంలోని శవాలు నీట మునిగాయని వాగుద్వారా వచ్చే త్రాగునీరు సైతం పూర్తిగా రంగు మారిపోయాయని తెలిపారు. తక్షణమే చెక్ డ్యాంలోని నీటిని ఖాళీ చేయించడం లేదా తొలగించేందుకు కృషి చేయాలని స్తానికులు కోరుతున్నారన్నారు.కమిషన్లు, ఇసుక దోపిడే లక్ష్యంగా స్థానిక ఎమ్మెల్యే చెక్ డ్యాముల నిర్మాణాలు చేశారని, ముందస్తు ప్రణాళిక లేకుండా సంపాదన ధ్యేయంగా చెక్ డ్యాముల నిర్మాణానికి పాల్పడ్డారని దానికి ప్రత్యక్ష ఉదాహరణ మండల కేంద్రంలోని చెక్ డ్యామేనని తెలిపారు.గతంలో అల్లిపూర్‌లో కూడా చెక్‌డ్యామ్ నాసిరక నిర్మాణం కారణంగా నిర్మించిన మూడు నెలలకే లీకేజీలు వచ్చి ప్రజాధనం వృధా అయిందని ఆరోపించారు. తక్షణమే స్తానిక ఎమ్మెల్యే ఈ సమస్యపై ప్రజలకు పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ పక్షాన కార్యాచరణ రూపొందించి ప్రజలకు న్యాయం చేసేవరకు పోరాడుతామని తెలిపారు. ఎమ్మెల్యే కమిషన్ల కక్కుర్తి కోసం అనువుగాని చోట చెక్‌డ్యాం నిర్మించి 10 ఓట్ల ప్రజాధనాన్ని వృధా చేశారని ఎమ్మెల్యే తీరుపై జిఎంఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల గ్రామ కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాలమూరు అంటే లేబర్ జిల్లా కాదు

- ఐటి ఉద్యోగాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారుస్తున్నాం
- త్వరలో జెఎన్టీయూ ఇంజనీర్ కాలేజ్ ఏర్పాటు
- భవిష్యత్తులో ఊహించని స్థాయిలో మహబూబ్‌నగర్‌ను అభివృద్ధి చేసాం
- రాష్ట్ర పర్యాటక, ఆబ్కారి శాఖమంత్రి శ్రీనివాస్‌గౌడ్



శిక్షణ పొందిన యువతకు సర్టిఫికెట్లు అందజేస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 24 ప్రభాత వార్త:** పాలమూరు అంటే లేబర్ జిల్లా కాదని ఐటి ఉద్యోగాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారుస్తున్నామని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. 2014కు ఇప్పటికి మహబూబ్‌నగర్ అభివృద్ధిలో తేడాను గమనించాలని ఆయన కోరారు. ఆదివారం ఆయన మహబూబ్‌నగర్ సమీపంలో దివిటిపల్లి ఐటి కారిడార్‌లో ముల్లర్ డాట్ కనెక్ట్ సంస్థ ఆధ్వర్యంలో యూఎస్ అకౌంటింగ్‌లో శిక్షణ పొందిన 140మంది అభ్యర్థులకు ధృవపత్రాలను అందజేశారు. అనంతరం మంత్రి ప్రసంగించారు. ఒకప్పుడు పాలమూరు అంటే లేబర్ జిల్లాగా ప్రపంచ వ్యాప్తంగాపేరు ఉండేదని, పంటలు పండని జిల్లాగా, తాగునీరు లేని అందని ప్రాంతంగా పేరొందిందని అన్నారు. ఇప్పుడు పాలమూరును అభివృద్ధి పథంలో ఊహించని స్థాయిలో ముందుకు తీసుకెళుతున్నామని తెలిపారు. ఒకప్పుడు మహబూబ్‌నగర్‌లో పంటలు పండేవి కాదని, 14 రోజులకు ఒకసారి తాగునీరు వచ్చేదని, పాలమూరు లేబర్ అంటే ప్రపంచ ప్రసిద్ధి గాంచిందని, అలాంటిది తెలంగాణ ఏర్పాటు అయిన తర్వాత మహబూబ్‌నగర్‌పైనే దృష్టి ఉంచి దినదినాభివృద్ధి చేస్తున్నామన్నారు. భవిష్యత్తులో ఇంకా మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు.విద్య, వైద్య, ఆరోగ్యం అన్ని రంగాలలో మహబూబ్‌నగర్‌ను అభివృద్ధి చేస్తున్నామని త్వరలోనే కెసిఆర్ అర్బన్ ఎకో పార్కులో జంగిల్ సఫారిని, బర్డ్స్ ఎన్‌క్లోజర్‌ను ప్రారంభించనున్నామని అన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును ఇటీవల ప్రారంభించిన సమయంలో సీఎం కెసిఆర్ అడిగిన వెంటనే జేఎన్టీయు ఇంజనీరింగ్ కళాశాలను మహబూబ్‌నగర్‌కు మంజూరు చేశారని అందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు.విద్యాపరంగా,వైద్య పరంగా జిల్లాను ఎంతో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. అకౌంటెన్సీలో ప్రపంచంలోనే పేరు ప్రఖ్యాతులు ఉన్న ముల్లర్ డాట్ కనెక్ట్ సంస్థ మన ఐటి కారిడార్‌లో ఇక్కడి నిరుద్యోగులకు శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు కల్పించడంసంతోషకరమన్నారు.అమెరికాకు చెందిన ముల్లర్ డాట్ కనెక్ట్ ప్రెసిడెంట్ ఇలపుర్తి ఫణి అడిగిన వెంటనే ఐటి కారిడార్‌లో తమ సంస్థను ఏర్పాటు చేసి అకౌంటెన్సీలో శిక్షణ ఇస్తున్నందుకు అభినందించారు. భవిష్యత్తులోవారి సంస్థకు అవసరమైన పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి పిల్లలను ఒక స్థాయికి తీసుకొస్తారని,తల్లిదండ్రుల కృషిని మరువకుండా పిల్లలు బాగా పనిచేసి మంచి పేరు సంపాదించాలని అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా యువతకు అమెరికాలో సైతం ఉద్యోగాలు ఇచ్చేలా అమెరికాకు తీసుకెళ్లాలని ఆయన ముల్లర్ డాట్ కనెక్ట్ అధ్యక్షునితో విజ్ఞప్తి చేశారు. వచ్చే సంవత్సరం వరకు చెంతనే ఉన్న అమర్‌రాజా లిథియం అయాన్ పరిశ్రమ ద్వారా 10 వేల మందికి ఉద్యోగాలు లభిస్తాయనిమంత్రి తెలిపారు. ఐటి కారిడార్ నుండి మహబూబ్‌నగర్ టౌన్‌వరకు 100 ఫీట్ల రహదారిని నిర్మిస్తున్నామని,షాద్‌నగర్‌నుండి మహ బూబ్‌నగర్ వరకు భవిష్యత్తులో మెట్రోరైలు సైతం వచ్చేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**ఇక్కడ నైపుణ్యం ఉన్న యువత అందుబాటులో ఉన్నారు: ముల్లర్ డాట్ కనెక్ట్ ప్రెసిడెంట్ ఇలపకుర్తి ఫణి..** మహబూబ్‌నగర్‌లో మంచి నైపుణ్యం ఉన్న యువత అందుబాటులో ఉన్నారని ముల్లర్ డాట్ కనెక్ట్ ప్రెసిడెంట్ ఇలపకుర్తి ఫణి తెలిపారు. దీనిని గుర్తించే అమెరికా నుండి ఇక్కడి పరిశ్రమలు స్థాపించేందుకు వస్తున్నట్లువెల్లడించారు.ఈ సంవత్సరం హైదరాబాద్‌లో తమ కంపెనీలో 150 మంది ఉద్యోగులుపనిచేస్తుండగా వచ్చే సంవత్సరం నాటికి 1500ల మందిని తయారు చేస్తామన్నారు. ఇది మొదటి బ్యాచ్ అని, సేవ, సంక్షేమమే ధ్యేయంగా తాముమహబూబ్‌నగర్‌కు వచ్చినట్లు తెలిపారు. ముల్లర్ డాట్‌కనెక్ట్ సంస్థకుచెందిన సీఎం ఎ.భాను ప్రకాష్,సుశాంత్, సందీప్, శరత్, వైస్‌ఎంపిపి అనితపాండురంగారెడ్డి,దివిటిపల్లి సర్పంచ్ జరీన, రైతుబంధు డైరెక్టర్ కొండా లక్ష్మయ్య, నాయకులు హనుమంతు,రమణారెడ్డి,చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# మహబూబ్‌నగర్‌లో పర్యాటక సందడి

- మూడురోజుల పాటు సాంస్కృతిక కార్యక్రమాలు
- పర్యాటక దినోత్సవాన్ని ప్రజలు దిగ్విజయం చేయాలి
- రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్



మీడియాతో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 24 ప్రభాతవార్త:** నేటినుంచి ఈనెల 27వ తేదీ వరకు 3 రోజులపాటు మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ట్యాంక్‌బండ్ వద్ద ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలను విజయవంతం చేయాలని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ కోరారు. ఈ మేరకు ఆయన ఐటి టవర్ వద్ద మంత్రి మీడియాతో మాట్లాడారు. ఈనెల 25న ప్రఖ్యాత గాయ కురాలు శ్రావణ భార్గవి టీమ్, డిల్లు బ్రదర్స్ డాన్స్ ఉంటాయని తెలిపారు. ఈనెల 26న కృష్ణచైతన్య టీం, మాస్టర్ గోవింద్ డాన్స్ కార్యక్రమం, 27న జానపద, నృత్య కార్యక్రమాలు ఉంటాయని వెల్లడించారు. ప్రతి రోజు సాయంత్రం 7 గం.ల నుండి 9 గం.ల వరకు నిర్వహించే ఈ కార్యక్రమాలను పట్టణంలోని ప్రజలతో పాటు, జిల్లాలోని ప్రజలందరు పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని ఎవరూ ఊహించని రీతిలో అభివృద్ధి చేస్తున్నామని, పర్యాటక ప్రదేశాలు, చారి త్రక కట్టడాలను అభివృద్ధి, పునరుద్ధరించడం అలాగే పర్యాటక ప్రాతాలకు ఒకకొత్త రూపును తీసుకు వచ్చేందుకు కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా నిర్వహించే కార్యక్రమాలకు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర రాజధాని సహా రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో పర్యాటక దినోత్సవం సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. తెలంగాణలో పర్యాటకం కొత్త పుంతలు తొక్కుతుందని తెలిపారు. దేశంలో పర్యాటకానికి తెలంగాణను కేరాఫ్ అడ్రస్‌గా నిలిపామన్నారు. కెసిఆర్ అర్బన్ ఎకో పార్కులో జంగిల్ సఫారిని పర్యాటకంగా ఊహించని విధంగా తీర్చిదిద్దుతామన్నారు.

# రోడ్డు విస్తరణ పనులు నాణ్యతగా చేపట్టాలి



పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని నల్లవెల్లి రోడ్డు విస్తరణ పనులను నాణ్యతగా చేపట్టాలని ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి సూచించారు. ఆదివారం ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి రోడ్డు విస్తరణ పనులను పరిశీలించారు. అనంతరం పనులు నాణ్యతగా చేపట్టాలని సదరు కాంట్రాక్టర్, మున్సిపల్ అధికారులకు సూచించారు. వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పనులు చేపట్టాలన్నారు.

# ఇంటిగ్రేటెడ్ నిర్మాణ పనులు పరిశీలించిన ఎమ్మెల్యే

**త్వరలోనే నూతన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ప్రారంభోత్సవం: గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి**



ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణ పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

**గద్వాల ప్రతినిధి, సెప్టెంబరు 24 ప్రభాతవార్త:** గద్వాల జిల్లా కేంద్రంలో నూతన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం పనులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి పరిశీలించారు. గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం వలన గద్వాల నియోజకవర్గంలో ఏ రంగంలో కూడా ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదు. తెలంగాణ ఏర్పడిన తర్వాత సీఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్, హరీష్‌రావు సహాయ సహకారంతో గద్వాల నియోజకవర్గంలో గద్వాల పట్టణంలో ప్రభుత్వ పరమైన పలు అభివృద్ధి కార్యక్రమాలు అన్ని రంగాలలో కూడా పలు అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేసుకోవడం జరుగుతుంది. ముఖ్యంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పండించిన పంటలు, కూరగాయలు, పండ్లు, పూలు ఇతర నిత్యావసర వస్తువులు అన్ని ఈ ఇంటిగ్రేటెడ్ మార్కెట్లో అమ్మడానికి, కొనడానికి అన్ని విధాలుగా వసతులు ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా పట్టణ వివిధ గ్రామాల ప్రజలకు అన్ని విధాలా అందుబాటులో ఈ మార్కెట్ ఉపయోగంగా ఉంటుందన్నారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం పనులు త్వరగా పూర్తిచేసి అన్ని రకాల కూరగాయలు, పూలు, పండ్లు, వెజ్, నాన్‌వెజ్ మరిన్ని నిత్యావసరాల వసతులతో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని విధాలా అందుబాటులో ఉండేలా త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్, గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షుడుగోవిందు, ఉపాధ్యక్షుడుధర్మానాయుడు,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నాగర్‌దొడ్డి వెంకట రాములు,కురుమన్న,గంటరమేష్, మన్యం,పూడూరు చిన్నయ్య, రాజు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ జీవితం ఉన్నతమైనది

- రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగి రెడ్డి నిరంజన్‌రెడ్డి



ఉత్తమ ఆధ్యాపక ఉపాధ్యాయులను సన్మానించిన మంత్రి నిరంజన్‌రెడ్డి

**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 24,ప్రభాతవార్త:** ఉపాధ్యాయ జీవితం ఉన్నతమైనది రేపటి సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులే అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు.ఆదివారం ఉదయం జిల్లా కేంద్రంలో రూ.15 కోట్ల పనులకు శంకుస్థాపన చేశారు.అనంతరం జడ్పీ కార్యాలయంలో 50 మంది ఉత్తమ అధ్యాపక, ఉపాధ్యాయ పురస్కార సన్మాన మహోత్సవానికి మంత్రి హాజరైయ్యారు.ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ ఉపాధ్యాయుల చేతుల్లోనే రేపటిపౌరులు తయారువుతున్నారని,మానవ పరిణామ క్రమాన్ని పాట,కవితలో చెప్పే వారే నిజమైన మేధావులు అని అన్నారు.ఈ సందర్బంగా మంత్రి ఉపాధ్యాయులకు ఆసక్తికర ప్రశ్నలు సంధించారు.ఆ నల్లని ఆకాశంలో కానరాని భాస్కరులెందరో అంటే ఏమిటి ? విశ్వం ఆది ఎక్కడ ? అంతం ఎక్కడ ? ఎక్కడి దాక విస్తరిస్తుంది ? అన్నది ఊహకు అందనిదని అన్నారు.అన్నార్తులు అనాథలుండని ఆ నవముగమదెంత దూరం అని అంతరాలు లేని సమాజం కోసం దాశరథి ఆశావాహ దృక్పథంతో రాశారు.పసిపాపల నిదుర కనులలో ముసిరిన భవితవ్యం ఎంతో అని పసిపాపల అమాయాకత్వం,వారి మంచి మనసు చూసే భవితవ్యాన్ని కవి ఊహించి రాశారని తెలిపారు. అటువంటి సమాజాన్ని తయారు చేసే అద్భుతమైన అవకాశం ఉపాధ్యాయుల చేతులలో ఉంటుందన్నారు.అంతకుముందు వనపర్తి జిల్లా కేంద్రంలో రూ.15 కోట్ల ముఖ్యమంత్రి ప్రత్యేక అభివృద్ధి నిధులతో పెండింగ్ పనులకు శ్రీకారం చుట్టి ప్రారంభోత్సవం చేశారు.44 సీసీ రహదారులు,డ్రైనేజీ పనుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఆర్.లోక్ నాథ్ రెడ్డి,మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్,వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్,మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## కుల వృత్తితో పాటు విద్య, ఇతర రంగాల్లో రాణించాలి : వ్యవసాయశాఖ మంత్రి



యాదవ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి నిరంజన్ రెడ్డి

**వనపర్తిప్రతినిధి, సెప్టెంబర్24, ప్రభాతవార్త:** అందరి బాగుకోసమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని,కుల వృత్తితో పాటు విద్య,ఇతర రంగాల్లో రాణించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు.ఆదివారం వనపర్తి బీఆర్ఎస్ భవన్ లో నిర్వహించిన యాదవ సోదరుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న మంత్రి.నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ గొర్రెల పెంచడం.. .మేకల కాయడం తప్పు కాదని శ్రీకృష్ణ పరమాత్ముడు కూడా గొర్రెలు కాశారని....ఆయన కన్నా మనం గొప్ప వాళ్లలం కాదన్నారు.మనను ఏడుసార్లు ఏలిన నిజాం మనవడు కూడా ఈస్ట్రేలియా 10 వేల ఎకరాల్లో గొర్రెల పెంపకం వ్యాప్తంగా స్వీకరించాడని,గత ఏడాది ఆయన మరణించారని గుర్తు చేశారు.కుల వృత్తితో పాటు విద్య,ఇతర రంగాల్లో రాణించాలని అన్నారు.రాష్ట్రంలోని కోటి 50 లక్షల ఎకరాల్లో దాదాపు 50 శాతం భూమి యాదవ సోదరుల చేతుల్లో ఉందన్నారు.గతంలో యాదవులకు భూములు ఉండేది కాదని,కాలక్రమంలో భూములు వారి చేతుల్లోకి వచ్చాయన్నారు నా వద్ద 90 గొర్రెలు,పొట్టేళ్లు,బెంగాల్ మేకల ఉన్నాయి.జీవాలను పెంచడం నాకు ఆసక్తి అని అన్నారు. ఆపత్కాలంలో,ఆకలికాలంలో ఒకరికి ఒకరు తోడుగా నిలవాలని,ప్రజలందరూ ఉన్న తంగా ఎదగడానికి తెలంగాణ ప్రభుత్వం కృషిచేస్తున్నదన్నారు. జనరల్ స్థానం అయిన వనపర్తి మున్సిపల్ చైర్మన్ గా బీసీ,ఉద్యమకారుడు అయి న గట్టు యాదవ్ నే చైర్మన్ గా చేసుకున్నామని తెలిపారు. వనపర్తిలో శ్రీకృష్ణ దేవాలయం నిర్మాణానికి సొంతంగా రూ.10 లక్షల విరాళం.. అందరి సహకారంతో అద్భుతమైన ఆలయాన్ని నిర్మించుకుందామని సూచించారు.యాదవ భవనం నిర్మాణానికి ఎకరా స్థలం అందించేందుకు కృషి చేస్తానని,రూ.2.50 కోట్లతో నూతన భవన నిర్మాణానికి సహకరిస్తానని వెల్లడించారు.యాదవ బిడ్డలు గొప్పగా ఎదిగేందుకు ఆ భవనం బాటలు వేయాలని కోరారు.బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్,వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్,గొర్రెలు మేకల పెంపకం దారుల జిల్లా అధ్యక్షులు కురుమూర్తి యాదవ్,బీఆర్ఎస్ సమన్వయ కర్తలు వంగూరు ప్రమోద్ రెడ్డి,ప్రకాష్,బీఆర్ఎస్ నేతలు రాములు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కృషి : ఎమ్మెల్యే అబ్రహాం



**అయిజ, సెప్టెంబరు24 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో గ్రామాలకు మహర్దశ అని అలంపూర్ ఎమ్మెల్యే డా.విఎం అబ్రహాం అన్నారు. ఆదివారం మండల పరిధిలోని తూంకుంట గ్రామంలో10 లక్షల రూపాయలతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన, 55 లక్షలతో స్కూల్ ప్రహరీగోడ, ఆధునీకరణ పనులు పూర్తి కావడంతో ప్రారభోత్సవం చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ఎమ్మెల్యేకు ప్రజలు, విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలో ఇప్పటికే కోటి రూపాయలతో పలు అభివృద్ధి పనులు పూర్తి చేశాం గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన అన్నారు. గ్రామాలు సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి సురక్షితమైన తాగునీరు అందించడం జరిగిందని ఆయన తెలిపారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని ఆయన అన్నారు.సీఎం కెసిఆర్ వచ్చాక ఆసరా పెన్షన్లు, నిరంతర ఉచిత కరెంటు, ప్రభుత్వ సంక్షేమం అని ఆయన వివరించారు. తెలంగాణలో అన్ని వర్గాలకు మంచి చేయడమే బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి వర్గాన్ని కడుపులో పెట్టుకుని కాపాడుకుంటున్నది బిఆర్ఎస్ ప్రభుత్వ అన్నారు. దేశంలో, ఏ రాష్ట్రంలో జరగని అభివృద్ధి కార్యక్రమాలు ఇవాళ తెలంగాణలో జరుగుతున్నదని ఆయన పేర్కొన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా మారాయని అన్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అందజేస్తున్న రైతుబంధు, రైతుభీమా, 24 గంటల ఉచిత విద్యుత్ పథకాల గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించాలని కార్యకర్తలను కోరారు. అంతేకాకుండా గ్రామాల్లో నిర్మిస్తున్న వైకుంఠ ధామాలు, పల్లె ప్రకృతి వనాలు,సిసి రోడ్ల నిర్మాణం, చెత్త సేకరణ కోసం ట్రాక్టర్లను ప్రభుత్వం అందజేస్తున్నదని చైతన్యపర్చాలని కోరారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మికాంతరావు, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు సంకాపురం రాముడు,గ్రామ సర్పంచ్ ఆయా గ్రామాల సర్పంచ్‌లు,ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల తనిఖీ

**నారాయణపేట ప్రతినిధి, సెప్టెంబరు24 ప్రభాతవార్త:** దామరగిద్ద మండలంలో సిఐ రవిబాబు, ఎస్సై శ్రీనివాసరావులు శాసనసభ ఎన్నికల్లో భాగంగా కాన్కుర్తి, అన్నాసాగర్, మొగులమడక, వత్తుగుండ్ల, బాపన్‌పల్లి, మద్దల్‌బిడ్ సమస్యాత్మక గ్రామాలను అక్కడి పోలింగ్ కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌ల దగ్గర ఏర్పాటు చేయాల్సిన బందోబస్తుకు సంబంధించిన వివరాలను అక్కడ కావలసిన అవసరాలను కరెంటు, టాయిలెట్స్, కంపౌండ్, మంచినీరు మొదలగు సదుపాయాల గురించి అడిగి చర్చించారు. ఈ సందర్భం సిఐ రవిబాబు మాట్లాడుతూ సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించారు. కార్యక్రమంలో ఎస్సై శ్రీనివాస్‌రావు, గ్రామ అధికారులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ


మృతుని కుటుంబాన్ని పరామర్శిస్తున్న దృశ్యం

**గండీడ్, సెప్టెంబరు24 ప్రభాతవార్త:** గండీడ్ మండల ఉపాధ్యక్షుడు వెంకటయ్య తల్లి రాములమ్మ చనిపోవడంతో అప్పుడు అందుబాటులో లేకపోవడంతో జిన్నారం గ్రామాలో వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను బిజెపి కిసాం మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మారుతి కిరణ్ భూనేటి పరామర్శించారు. వారితో పాటు మండల అధ్యక్షుడు ప్రభునాయక్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, కిసాన్‌మోర్చా అధ్యక్షుడు వెంకటయ్య, ఎస్టీమోర్చా అధ్యక్షుడు గంగ్యానాయక్, కార్యదర్శి మాల్కయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామ కమిటీలు ఏకగ్రీవం



**నవాబ్‌పేట,సెప్టెంబరు24 ప్రభాతవార్త:** మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నీరటి రామచంద్రయ్య ఆధ్వర్యంలో గ్రామ కమిటీలు వేసి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. లింగంపల్లి గ్రామ అధ్యక్షుడిగా వై సుధాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కె.రాములు, కోలాగుట్ట తండా అధ్యక్షుడిగా వడిత్యవత్ భాస్కర్, ప్రధాన కార్యదర్శిగా వడిత్యవత్ రమేష్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షబీర్‌అలీ, కాంగ్రెస్ మైనార్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మైనొద్దిన్, డిసిసి ఎస్టీసెల్ కన్వీనర్ నీల్యానాయక్, డిసిసి ఎస్సీ సెల్ అధ్యక్షుడు మల్లేష్‌యాదవ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ప్రేమ్ చంద్, ఎస్టీసెల్ మండల అధ్యక్షులు హరినాయక్, హాజిలాపూర్ మాజీ సర్పంచ్ భాస్కర్‌నాయక్, మండలనాయకులుశ్రీహరి, సత్యంగౌడ్, శ్యాముల్ పాల్గొన్నారు.

## చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండించిన టిడిపి నాయకులు

**పెబ్బేరు, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త:** చంద్రబాబు నాయుడు అరెస్టు అక్రమమని టిడిపి నాయకులు ఆరోపించారు. ఆదివారం మండల కేంద్రంలోని తెలు గుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...నారా చంద్రబాబు నాయుడు ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు స్కిల్స్ అకాడమీ ఏర్పాటు చేసి ఎంతో మంది విద్యా ర్థుల భవిష్య త్తును తీర్చిదిద్ది వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించిన చంద్రబాబు నాయుడుకు అక్రమాలు జరిగాయని అరెస్టు చేసి జైలుకు పంపారని అన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వ అనుసరిస్తున్న వైఖరిని తప్పుపడుతూ తీవ్రంగా ఖండించారు. మాజాతీయ నాయకుడు నారా చంద్రబాబు నాయుడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వ లేక ఎలువంటి ఆధారాలు లేకపోయినా అక్రమ కేసుల్లో ఇరికించి ఆయన మానసిక క్షోభకు గురి చేసి రాక్షస ఆనందం పొందుతున్న జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం అని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్, సితార వెంకటేశ్వర్లు, గోల్డ్ బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న టిడిపి నాయకులు

## మృతుని కుటుంబానికి పరామర్శ

**శ్రీరంగాపురం మండలం, సెప్టెంబర్24, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కంబాలాపురం గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్త సొంటి రామన్ గౌడ్ అనారోగ్యంతో ఆదివారం మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న బిఆర్‌ఎస్ పార్టీ వనపర్తి నియోజకవర్గ ఎన్నికల సమన్వయ కర్త వంగూరు ప్రమోద్‌రెడ్డి మృతుని ఇంటికి వెళ్ళి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. వారి కుటుంబాన్ని ఓదార్చి ఎల్లవేళలా బిఆర్‌ఎస్ పార్టీ అండగా ఉంటుదని ధైర్యం చెప్పి వారికి ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు గ్రామ సర్పంచ్ మంజుల రాజవర్ధన్ రెడ్డి, బిఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఆర్.వెంకటస్వామి, రైతు బంధు సమితి అధ్యక్షులు గౌడ్ నాయక్, మండల రైతు అనుబంధం అధ్యక్షులు బకయ్య, గ్రామ అధ్యక్షులు పెంటయ్య, బిఆర్‌ఎస్ నాయకులు సుదర్శన్ రెడ్డి, విజయ్ రెడ్డి, బిసిరెడ్డి, కృష్ణయ్య, మధు, శాంతయ్య, మేకల రాజకుమార్, విజయ్ రెడ్డి, విజయ్ రెడ్డి, బిసి రెడ్డి, కృష్ణయ్య, మధు, శాంతయ్య, మేకల రాజకుమార్, జావీద్ తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**పెబ్బేరు, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త:** సిడిఎంఏ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని 12వ వార్డులో స్వచత హీ సేవ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ ఆదివారం ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ సర్పన్ ఎద్దుల కరుణ శ్రీసాయినాథ్ మాటాడుతు....మన పరిసరాలను మనమే పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెత్తను రోడ్ల మీద వేయకుండ మున్సిపాలిటీ వాహనంలోనే వేయాలని కాలనివాసులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కర్రెస్వామి, మేనేజర్ గణేష్ బాబు, నాయకులు మేకల ఎల్లయ్య, జూనియర్ అసిస్టెంట్ రాజశేఖర్ రెడ్డి, యోగేష్ కుమార్, మెప్మా, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరం విజయవంతం



**పెబ్బేరు, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త:** పట్టణ కేంద్రంలోని గణేష్ ఉత్సవాలు పురస్కరించు కొని ఆదివారం శ్రీరామ్ యూత్ అధ్యక్షుడు గోనెల రాఘవేంద్ర ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా రెడ్ క్రాస్ వారి సహకారంతో నిర్వహించిన స్వచ్ఛంద రక్తదాన శిబిరములో 47 యూనిట్లతో విజయవంతమైనదని జిల్లా రెడ్‌క్రాస్ చైర్మన్ ఖాజా ఖుతుబుద్దీన్, శ్రీరామ్ యూత్ అధ్యక్షుడు గోనెల రాఘవేంద్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్ ఎన్నికల ఇంచార్జ్ వంగూరు ప్రమోద్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఎద్దులకరుణశ్రీ సాయినాథ్, వైస్ చైర్మన్ కర్రెస్వామి, సింగిల్ విండో చైర్మన్ కోదండరాంరెడ్డి, భగవంతు యాదవ్, రాఘవేంద్ర గౌడ్, సత్యనారాయణ, దయాకర్‌రెడ్డి కౌన్సిలర్లు, యూత్ సభ్యులు, రక్తనిధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిండుకుండలా.. కోయిల్‌సాగర్

**దేవరకద్ర, సెప్టెంబరు24 ప్రభాతవార్త:** జిల్లాలోని భారీ నీటిపారుదల కోయిల సాగర్ ప్రాజెక్టులో ఆదివారం సాయం త్రం నాటికి నీటిమట్టం 31.6ఫీట్లకు చేరింది. దీంతో ప్రాజెక్టు నిండుకుండలా కనిపిస్తుంది. తీలేర్ పంప్‌హౌజ్ ద్వారా కృష్ణ జలాలను కోయిల్‌సాగర్‌కు తరలిస్తున్నారు. ప్రాజెక్టు నుండి ఆయకట్టుకు నీటిని కూడ సరఫరా చేస్తున్నారు. వర్షాలు కురవడం మళ్ళీప్రారంభం కావడంతో ప్రాజెక్టులోని వచ్చి చేరే వాగుల నుండి నీరు రావడం ప్రారంభమైంది. ప్రాజెక్టులో నీరు పాత అలుగు స్థాయిని 17 రోజుల క్రితమే దాటి పోయింది. దీంతో ప్రాజెక్టు వద్ద సంబందిత అధికారులు అప్రమత్తంగా ఉన్నారు. ప్రాజెక్టులో కనుచూపుమేర నీరే కనిపిస్తుంది. చల్లని గాలి, చుట్టూ పర్వతాలు..నీటి అలలు...ప్రాజెక్టు వద్దకు వచ్చే పర్యాటకులను మైమరపిస్తున్నాయి. కోయిల్‌సాగర్ ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ స్థోమత 32.5 ఫీట్లు. ఇంకా ఒక ఫీటు మేర నీరు వచ్చి చేరితే ప్రాజెక్టు షెట్టర్లను తెరుస్తారు. ప్రాజెక్టులోకి కొత్త నీరు వచ్చి చేరుతుండటంలో కోయిల్‌సాగర్‌కు జలకళ వచ్చింది. ప్రాజెక్టును చూడటానికి వచ్చే పర్యాటకుల సంఖ్య కూడ క్రమేపి పెరుగుతుంది.

# చేనేత కార్మికుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

**అమరచింత, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు సహకారంతో చేనేత కార్మికుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుందని అమరచింత మున్సిపల్ చైర్ పర్సన్ మంగమ్మ నాగభూషణం గౌడ్, టిఆర్‌ఎస్ పార్టీ అమరచింత పట్టణ అధ్యక్షులు అక్కల నరసింహులుగౌడ్ అన్నారు. ఆదివారం అమరచింత పట్టణంలోని మున్సిపల్ చైర్ పర్సన్ మంగమ్మ స్మహోగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అమరచింత చేనేత క్లస్టర్ కు 104 మగ్గాల మంజూరయ్యాయని చేనేత కార్మికుల అభివృద్ధికి పార్టీల కతీతంగా ముందుకెళ్లాలని వారు కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రైతు భీమా తరహాలో దేశంలో ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి కే దక్కిందని వారన్నారు. అలాగే చేనేత కార్మికుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చేనేత భవన నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసేందని త్వరలో పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. అమరచింత చేనేత క్లస్టర్‌కు మంజూరైన 104 మగ్గాలను సోమవారం అమరచింత చేనేత భవనంలో పంపిణీ చేస్తున్నామని ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవర్, మక్తల్ హాజరుకావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అమరచింత చేనేత క్లస్టర్ అధ్యక్షులు పారుపల్లి సత్తన్న, తాటికొండ రమేష్, మహంకాళి రఘు, రంగు జగదీశ్వర్, ఆత్మకూరు మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ నాగభూషణం గౌడ్, టిఆర్‌ఎస్ పార్టీ పట్టణ కార్యదర్శి చిన్న బాలరాజ్, తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్ పర్సన్ మంగమ్మ

## గండీడ్‌ను వికారాబాద్ జిల్లాలో కలిపే వరకు పోరాటం కొనసాగిస్తాం

**గండీడ్, సెప్టెంబరు 24 ప్రభాతవార్త:** మండలాన్ని వికారాబాద్ జిల్లాలో కలిపేందుకు చేపట్టిన రిలే నిరాహార దీక్ష 6వ రోజుకు చేరుకుంది. ఆదివారం వికారాబాద్ జిల్లా సాధన సమితి జెఎసి సభ్యులు చేపట్టిన రిలే నిరాహార దీక్షకు గండీడ్ మండల భవన నిర్మాణ కార్మికుల సంఘం ఆధ్వరనయంలో సంఘీభావం తెలిపి దీక్షలో కూర్చున్నారు. రిలే నిరాహార దీక్షకు వివిధ పార్టీల నాయకులు, ముదిరాజ్ సంఘం నాయకులు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో జెఎసి అధ్యక్షులు జంగల్ల వెంకట్, ఎంపిటిసి బాలయ్య, భవన నిర్మాణ కార్మికుల సంఘం అధ్యక్షులు గుండాల చెన్నయ్య, జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు హరిందర్‌రావు, మాజీ ఎంపిపి కొమిరె లక్ష్మయ్య, రాంచంద్రయ్య, మహబూబ్‌నగర్ బిసి విద్యార్థి సంఘం నాయకులు దోమ వెంకటేష్, భవన నిర్మాణకార్మిక సంఘంనాయకులు, వివిధపార్టీలనాయకులు పాల్గొన్నారు.


మండలాన్ని వికారాబాద్ జిల్లాలో కలపాలని దీక్ష నిర్వహిస్తున్న దృశ్యం

## ప్రభుత్వం బిడి కార్మికులకు జీవన భృతితో పాటు పెన్షన్ ఇవ్వాలి

**అమరచింత, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం బీడీ కార్మికులకు జీవన భృతి తో పాటు పెన్షన్ ఇవ్వాలని ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సామేలు తెలంగాణ ప్రగతిశీల వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి అరుణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం అమరచింత మండల కేంద్రంలో మార్క్స్ భవనంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం బీడీ కార్మికులకు పెన్షన్ ఇస్తానని ముఖ్యమంత్రి హామీ ఇచ్చిన ఇప్పటివరకు బీడీ కార్మికులకు పెన్షన్ మంజూరు కాకపోవడం వల్ల బీడీ కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా బీడీ కార్మికులకు పిఎఫ్ తో సంబంధం లేకుండా పెన్షన్ ఇవ్వాలని, 2000 నుండి 4000 పెన్షన్ పెంచాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే ఇండ్లు లేని బీడీ కార్మికులకు ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం ఐదు లక్షల స్థలం ఇవ్వాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీడీ కార్మికుల సమస్యల పరిష్కారానికి వరకు మండల తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నాలు చేస్తామని ఈ ధర్నాకు బీడీ కార్మికులు ఆధిక సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బీడీకార్మిక సంఘంనాయకులు రాజు, భక్తరాజు, వరప్రసాద్, మక్బుల్, తదితరులు పాల్గొన్నారరు.



బీడీ కార్మికుల సమావేశంలో మాట్లాడుతున్న అరుణ్ కుమార్

# గొర్రెలు, బర్రెలు కాదు..రాజ్యాధికారం కావాలి

### -యాదవ విద్యావంతుల వేదిక సభలో రాష్ట్రనేతలు

**భూత్పూర్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త:** యాదవులకు గొర్రెలు, బర్రెలు కాదు..రాజ్యాధికారం కావాలని యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలు యాదవ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర జనాభాలో 40శాతం ఉన్న యాదవులకు జనాభా దామాషా పద్ధతిలో చట్టసభల్లో 18శాతం రిజర్వేషన్, నిధులు కేటాయించాలని, ప్రస్తుతం దామాషా పద్ధతిలో 22ఎమ్మెల్యేలు, 5ఎమ్మెల్సీలు, 2ఎంపీ స్థానాలు యాదవులకు దక్కాలని ఆ దిశగా పోరాటం చేయాలని యాదవులకు పిలుపునిచ్చారు. ఆదివారం భూత్పూర్ పట్టణ కేంద్రంలోని కెఎంఆర ఫంక్షన్‌హాల్‌లో జిల్లా కార్యనిర్వహక అధ్యక్షుడు జుర్రు నారాయణ అధ్యక్షతన ఏర్పాటైన యాదవ విద్యావంతుల వేదిక సభకు బాలు యాదవ్ ముఖ్యఅతిథిగా ప్రసంగించారు. ఈ సందర్భంగా బాలు యాదవ్ మాట్లాడుతూ యాదవులు కలిసికట్టుగా పోరాడుతేనే రాజ్యాధికారం వస్తుందన్నారు. యాదవులకు మిగిలిన సంఘాల మాదిరిగా యాదవ కమిషన్ ఏర్పాటు చేయాలని, గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు రాజకీయంగా ఎదగాలని, ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా కాకుండా యాదవులు అన్ని రంగాలలో రాణించాలని కోరారు.

**ఐక్యమత్యమే బలం: అఖిల భారత యాదవ మహసభ రాష్ట్ర కార్యదర్శి అడ్వకేట్ రవికుమార్ యాదవ్..** యాదవలంతా ఐక్యమత్యంగా ఉంటూ హక్కుల కోసం పోరాడాలని సభలో పాల్గొన్న అచల భారత యాదవ మహాసభ రాష్ట్ర కార్యదర్శి అడ్వకేట్ రవికుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. యాదవులకు జనాభా ప్రాతిపదికన దామాషా పద్ధతిలో నిధులు, రిజర్వేషన్ కల్పించినప్పుడే యాదవులు ఆర్థికంగా, రాజకీయంగా ఎదుగుతారని అన్నారు. ప్రభుత్వమిచ్చే గొర్రెలు, బర్రెలకు ఆశపడకుండా యాదవులు తమ హక్కుల కోసం, వాటా కోసం పోరాడాలని అన్నారు.

**ఆర్థికంగా ఎదిగినప్పుడే యాదవులకు గౌరవం:మహాసభ జిల్లా అధ్యక్ష, ఉపాధ్యాక్షులు అంజన్న యాదవ్, నంబి రమేష్ యాదవ్‌లు**

యాదవులు ఆర్థికంగా ఎదిగినప్పుడే ఆర్థికపరిపుష్టి సాధించి రాజ్యాధికారం దిశంగా అడుగేస్తారని సభలో పాల్గొన్న అచల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్ష, ఉపాధ్యాక్షులు అంజన్న యాదవ్, నంబి రమేష్ యాదవ్‌లు పేర్కొన్నారు. గోచి, గొంగళి కాలాలు పోయాయని, యాదవులు ఇప్పుడిప్పుడే సామాజిక, ఆర్థిక, రాజకీయంగా ఎదుగుతున్నారని, జనాభా దామాషా పద్ధతిన రాజకీయ రంగాలలో రిజర్వేషన్లు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యాదవ విద్యావంతుల వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి భరత్ కుమార్ యాదవ్, యాదవ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల వెంకటా్రములు యాదవ్, దేవరకద్ర నియోజకవర్గం అధ్యక్షులు విజయ్‌మోహన్ యాదవ్, ప్రధాన కార్యదర్శి బత్తుల మల్లేష్ యాదవ్‌తో పాటు అడ్డాకుల సర్పంచి భీమన్న యాదవ్, కడప వెంకటనారాయణ యాదవ్, కృష్ణయ్య యాదవ్, శేర్పల్లి బాలస్వామి యాదవ్, అమిస్తాపూర్ ఊషన్నయాదవ్, శ్రీనివాసులు యాదవ్, తిరుపతయ్య యాదవ్, గోపాల్ యాదవ్, బాలస్వామి యాదవ్, మహేష్ యాదవ్, బత్తుల వెంకటేష్ యాదవ్, చెన్నయ్య యాదవ్, నరేందర్ యాదవ్, బత్తుల గోపాల్ యాదవ్, యాదగిరి యాదవ్, శ్రీనివాస్ యాదవ్, మైబన్న యాదవ్, కృష్ణయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు. యాదవ విద్యావంతుల వేదిక భూత్పూర్ మండల కమిటీ ఏర్పాటు : మహాసభలో యాదవ విద్యావంతుల వేదిక భూత్పూర్ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రేకులంపాటి రామాజనేయులు యాదవ్, ప్రధాన కార్యదర్శిగా చెన్నయ్య యాదవ్, ఉపాధ్యక్షుడిగా శ్రీకాంత్ యాదవ్, ఆర్థిక కార్యదర్శిగా ధనుజయ్ యాదవ్, ప్రచార కార్యదర్శిగా రెడ్డికుంట వెంకటేష్ యాదవ్‌లను రాష్ట్ర నేతలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.


యాదవ విద్యావంతుల వేదికలో పాల్గొన్న యాదవ విద్యావంతులు

# అభివృద్ధికి ఆకర్షితులయ్యే చేరికలు : ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

**బాలానగర్, సెప్టెంబరు 24 ప్రభాత వార్త :** బిఆర్‌ఎస్ ఖాతాలోకి మరోగ్రామం చేరింది. బాలనగర్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎంపిటిసి లక్ష్మయ్య అతని అనుచరులు సహా 100 మంది కిపైగా బిఆర్‌ఎస్ పార్టీలో చేరారు. నూతన సభ్యులను ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పెద్దాయపల్లి గ్రామస్తులు, నాయకులంతా బిఆర్‌ఎస్ పార్టీకే ఓటు వేస్తామని, అభివృద్ధి సంక్షేమం కల్పిస్తున్న పార్టీకే మద్దతుగా ఉంటామని ఏకగ్రీవ తీర్మాణం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 55 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో చేసిందేమి లేదని కనీసం తాగునీళ్ల కూడా ఇవ్వలేదని చెప్పారు. 9 ఏళ్ల బిఆర్‌ఎస్ పాలనలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేరాయని అన్నారు. ఇంటింటికి నల్లాద్వారా తాగునీరు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని, నేడు మన పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందని కష్టపడి పార్టీ అభ్యున్నతికి మరింత కృషి చేయాలన్నారు. మంచిచేసే ప్రభు త్వాన్నే మళ్లీ ఆశీర్వదించాలని కోరారు.



ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరుతున్న దృశ్యం

# దేవరకద్రలో వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలుకు ఘన స్వాగతం

**దేవరకద్ర, సెప్టెంబరు 24 ప్రభాతవార్త:** ఉమ్మడి జిల్లా మీదుగా కొత్తగా వెళ్ళే వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలుకు (20703/20704) ఆదివారం దేవరకద్ర రైల్వేస్టేషన్‌లో బిజెపి శాఖ అధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా దేవరకద్రకు తొలిరోజు వచ్చిన వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలుకు రైల్వేస్టేషన్‌లో బిజెపి నాయకులు జాతీయ జెండాలను ఊపుతూ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు కొండ అంజన్‌కుమార్‌రెడ్డి, నాయకులు చంద్రశేఖర్, జితేందర్‌రెడ్డి, శ్రీశైలం చారి, బంగిరాజు, జగన్నాథ్‌రెడ్డి, అమరేందర్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, బాబు, నరేశ్, దామోదర్, గోవిందు, శేఖర్‌రెడ్డి, బాలరాజు, పులి వీరేష్, దొబ్బలి చిన్న అంజి, దొబ్బలి రాము, పల్లెం శివకుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు కొండ అంజనకుమార్‌రెడ్డి మాట్లాడుతూ భారత ప్రధానిమంత్రి నరేంద్రమోది దేశవ్యాప్తంగా ఒకే సారి 9 వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్ళను ప్రారంభించారన్నారు. అందులో భాగంగానే మహబూబ్‌నగర్ మీదుగా కాచిగూడ నుంచి బెంగుళూరు వరకు ఈ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలును కేటాయించారు. ఈ సందర్భంగా ప్రధానినరేంద్రమోదికి, కేంద్ర మంత్రులకు కొండ అంజన్‌కుమార్‌రెడి కృతజ్ఞతలు తెలిపారు.



## అర్చకులకు పునర్చరణ తరగతుల నిర్వహణ

**వనపర్తి క్రైం, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త:** దేవాదాయశాఖ ఆధ్వర్యంలో ధూప, దీప నైవేద్యం పథకంలో భాగంగా అర్చకులకు పునర్చరణ తరగతులు నిర్వహ్పినున్నట్లు ఆదివారం జిల్లా ధూప, దీప నైవేద్యసంఘం అధ్యక్షుడు పివి లక్ష్మీ కాంతాచార్యులు, జిల్లా దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరి తెలి పారు. ఉమ్మడి జిల్లా సహాయక కమీషనర్ శ్రీనివాస్ జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం అక్టోబర్ 1 నుంచి 3 వరకు నిర్వహించు తరగతులకు అర్చకులు తమ వేష ధారణతో హాజరు కావాలని కోరారు.

## కొనసాగుతున్న గణేష్ ఉత్సవాలు


వినాయకుడిని దర్శించుకుంటున్న శ్రీవాసవి సేవా సమితి అధ్యక్షుడు పూరి సురేష్‌శెట్టి

**వనపర్తి క్రైం, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా వ్యాప్తంగా గణేష్ ఉత్సవాలు కొనసాగుతున్నాయి. వనపర్తి పట్టణంలో శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఏర్పాటు చేసిన వినాయకుడిని ఆదివారం శ్రీ వాసవి సేవా సమితి అధ్యక్షుడు పూరి సురేష్ శెట్టి దర్శించుకున్నారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆర్యవైశ్య యువజన సంఘం సభ్యులు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. నిర్వహించారు ఈ సందర్భంగా పూరి సురేష్ శెట్టి మాట్లాడుతూ గత కొన్ని ఏండ్లుగా ఆర్యవైశా యువజన సంఘం సభ్యులు వివిధ రకాల గణేష్ ప్రతిమలను ప్రతిష్టించి ప్రత్యకతను చాటుకుంటున్నారని అభివర్ణించారు. యువజనసంఘం సభ్యులకునా సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశా సంఘం అధ్యక్షుడు బచ్చు వెంకటేష్, బచ్చు భరత్, కొండ మహేష్, లింగం, విక్రమ్ ప్రేమ్ కుమార్, రమేష్, పవన్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.


అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

**వెల్దండ, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో శ్రీసాయినగర్ కాలనీలో సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి విజయమ్మ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, బీజేపీ నాయకులు చిందంకృష్ణయ్య, వెల్దండమండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు ఉప్పు ఆంజనేయులు, సింగిల్‌విండో వైస్ చైర్మన్ సంజీవ్‌కుమార్‌యాదవ్, గ్రామ రైతు కన్వీనర్ తాటికొండ కృష్ణారెడ్డి, యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు క్యాసారపు వెంకటయ్య, భయ్య మల్లయ్య, వేణుగోపాలాచారి, సంతోష్ చారి, రమేష్‌రెడ్డి, జంగయ్య, విక్రమ్, శ్రీకాంత్‌రెడ్డి, తిరుపతయ్య, హన్మంతు నాయక్ తదితరులు ఉన్నారు.

## నిత్య పూజలందుకుంటున్న గణపయ్య

**కల్వకుర్తిరూరల్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త:** కల్వకుర్తి మండలం తుర్కలపల్లి గ్రామంలోని సిద్ధి వినాయక యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణనాథుడు నిత్య పూజలందు కుంటున్నారు. ఆదివారం 7వ రోజు యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణనాథుడి వద్ద యూత్ సభ్యులు, గ్రామస్తులతు నిర్వాహకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం సిద్ధి వినాయక యూత్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు శేఖర్, సైదులు, శివ, శ్రీను, మల్లేష్, నాగరాజు, శ్రీనివాసులు, కుమార్, సురేష్, భక్తులు, గ్రామస్తులు ఉన్నారు.



## అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



**వెల్దండ, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:** అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అంగన్‌వాడీల మండల అధ్యక్షురాలు మాసమ్మ అన్నారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు చేపట్టిన సమ్మె ఆదివారానికి 14వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా మాసమ్మ మాట్లాడుతూ అంగన్‌వాడీ ఉద్యోగులను క్రమబద్ధీకరించడంతో పాటు రూ.26 వేల వేతనంతో పాటు పలు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలోరాములమ్మ, స్వప్న, విజయలక్ష్మి, వరూధిని, మేర్లిన్, అలివేలు, బాలమ్మ, పద్మతో పాటు తదితరులు ఉన్నారు.

## యాదవ విద్యావంతుల వేదిక ప్రచార కార్యదర్శిగా అర్వ విజయ్‌కుమార్

**భూత్పూర్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త:** యాదవ విద్యావంతుల వేదిక దేవరకద్ర నియోజక వర్గ ప్రచార కార్యదర్శిగా భూత్పూర్ పట్టణానికి చెందిన జర్నలిస్ట్ అర్వ విజయ్‌కుమార్‌ను ఆదివారం పట్టణ కేంద్రంలో జరిగిన వేదిక మహాసభలో సభ్యులు, రాష్ట్ర నేతలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇదేవిదంగా భూత్పూర్ మండల ప్రచార కార్యదర్శిగా శేర్పల్లికి చెందిన రెడ్డికుంట వేంకటేషను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## అడవిఅజిలాపూర్ కాంగ్రెస్ ఓబిసి గ్రామ కమిటీ ఏర్పాటు

**దేవరకద్ర, సెప్టెంబరు24 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం అడవిఅజిలాపూర్ కాంగ్రెస్ పార్టీ ఓబిసి గ్రామకమిటిని ఆదివారం ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఓబిసి జిల్లా అధ్యక్షుడు బాలచందర్‌గౌడ్ ఆదేశానుసారం ఈ కమిటిని ఏర్పాటు చేయడం జరిగిందని దేవరకద్ర మండలం కాంగ్రెస్ పార్టీ ఓబిసి అధ్యక్షుడు వి.గోపాల్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఓబిసి అడవిఅజిలాపూర్ అధ్యక్షుడుగా ఈద శ్రీనివాసులును నియమించారు. అలాగే ఉపాధ్యక్షుడిగా బాలసాహెబ్, ప్రధాన కార్యదర్శిగా కే.దినేశ్‌చారి, కోశాధికారిగా అల్లి కృష్ణయ్య, ప్రచార కార్యదర్శిగా జి.చెన్నకేశవులులను ఎన్నుకొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చెన్నయ్య నాయకులు సత్యంగౌడ్, గోవు శ్రీనివాసులు, అరవింద్‌చారి, హనుమన్న, గొల్ల అంజనేయులు, చింతకుంట భీమన్నలతో పాటు గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నట్లు గోపాల్ తెలిపారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

**అడ్డాకుల, సెప్టెంబరు24 ప్రభాతవార్త:** మండల కేంద్రానికి చెందిన రహీం తండ్రి ఎండి అబ్దుల్ సలాంకు అనారోగ్యంతో అపెండిక్స్ ఆపరేషన్ జరగగా సీఎం రిలీఫ్ ఫండ్ నుండి మంజూరైన రూ. 16 వేల చెక్కును అన్నాసాగర్ గ్రామంలోని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి నివాసంలో అడ్డాకుల మండల జడ్పీటిసి రాజశేఖర్‌రెడ్డి లబ్దిదారునికి అందజేశారు. కార్యక్రమంలో మండల సింగిల్‌విండో చైర్మన్ మద్దూరి జితెందర్‌రెడ్డి, బిఆర్‌ఎస్ పార్టీ అడ్డాకుల మండల అధ్యక్షులు టి. శ్రీనివాస్‌రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు ఖాజా గోరి, కందూర్ దేవస్థానం కమిటి చైర్మన్ రమేష్‌గౌడ్ పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని కళ్లకు గంతలు కట్టి నిరసన



**కల్వకుర్తి, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:** అంగన్‌వాడీలను క్రమబద్ధీకరించాలని కోరుతూ గత 14 రోజులుగా అంగన్‌వాడీలు నిరవధిక సమ్మె చేపడుతున్నారు. ఆదివారం తహసీల్దార్ కార్యాలయం ముందు ఆవరణలో చేపట్టిన అంగన్‌వాడీలు కళ్లకు గంతలు కట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అంగన్‌వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని కోరుతూ రూ.26వేల వేతనం ఇవ్వాలని, సుప్రీంకోర్టు నిర్ణయించినటువంటి గ్రాట్యుటీ అందించాలన్నారు. ఇతర అన్ని సదుపాయాలు కల్పించాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీలు తదితరులు ఉన్నారు.

## యాదవ కమ్యూనిటీ ప్రహరిగోడ నిర్మాణానికి రూ.4లక్షల ప్రొసిడింగ్ మంజూరు

**కల్వకుర్తి, సెప్టెంబర్24 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని యాదవ కమ్యూనిటీ హాల్ ప్రహరిగోడ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డిని కోరడంతో స్పందించిన ఆయన... ప్రహరి గోడ నిర్మాణానికి రూ.4లక్షలు మంజూరు చేస్తూ ప్రొసిడింగ్ అందించారు. ఆదివారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు బృంగి ఆనంద్‌కుమార్ కసిరెడ్డి నారాయణరెడ్డి అందించిన ప్రొసిడింగ్ కాపీని యాదవ కమ్యూనిటీ సభ్యులకు బీఆర్ఎస్ కార్యాలయంలో అందించారు. కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు రుక్మయ్యయాదవ్, రవియాదవ్ తదితరులు ఉన్నారు.

## గెల్వలాంబ మాత హుండీ లెక్కింపు

**వంగూరు, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:** వంగూరు మండల కేంద్రంలో వెలిసిన శ్రీగెల్వలాంబ మాతబ్రహ్మోత్సవాల అనంతరం ఆదివారం అమ్మ వారి హుండీని గ్రామ ప్రజా ప్రతినిధులు, పెద్దల సమక్షంలో లెక్కింపు చేశారు. రూ.1,75,650లు హుండీ ఆదాయం రాగా రూ.1,30లక్షల ఆదాయం టికెట్ల రూపంలో వచ్చాయి. ఈ నిధులను శ్రీ గెల్వలాంబ మాత ఆలయ అభివృద్ధి కోసం ఖర్చు చేయనున్నట్లు ఆలయ చైర్మన్ వెంకటస్వామి తెలిపారు. గత వారం రోజులు క్రితం నిర్వహించిన అమ్మవారి ఉత్సవాలకు జిల్లా నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించి ఆలయాభివృద్ధి కోసం విరాళాలను అందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గణేష్‌గౌడ్, గ్రామస్తులు జువ్వ కృష్ణయ్య, మేడిశెట్టి సురేష్, రమేష్‌గౌడ్, ఎల్లగౌడ్, హరినాథ్, నరేందర్‌గౌడ్, రాజారంగారావు, జనార్దన్,డిండి బాలస్వామి, దేవేందర్, గెల్వయ్యగౌడ్, ఎర్రవోలు శ్రీను, చక్రవర్తి,యాదయ్య,అశోక్‌గౌడ్, మురళి, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

## విఘ్నేశ్వర అందుకో మా పూజలు..

**వంగూరు, సెప్టెంబర్24 ప్రభాతవార్త:** నవరాత్రుల సందర్భంగా శ్రీ గెల్వలాంబ మాత ఆలయ ప్రాంగణంలో ప్రతిష్ఠించిన విఘ్నేశ్వర మండపంలో ఆదివారం గెల్వలాంబ మాత ఆలయ చైర్మన్ వెంకటస్వామి గ్రామస్తులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు వేదమంత్రోచ్ఛరణ మధ్య విఘ్నేశ్వరుడికి కరుణ కటాక్షాలు వీరిపై కలిగే విధంగా పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను నిర్వాహకులు అందించారు. కార్యక్రమంలో ఎల్లగౌడ్, డిండి బాలస్వామి, జనార్దన్, యాదగిరి, సుమన్, మురళి తదితరులు ఉన్నారు.

## మట్టి వినాయకులను ప్రతిష్టించిన నిర్వాహకులకు అభినందనలు

**కల్వకుర్తి, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:** కల్వకుర్తి మున్సిపాలిటీలో మట్టి వినాయకులను ప్రతిష్ఠించిన నిర్వాహకులను ఆదివారం యూత్ ఫర్ సేవా సభ్యులు అభినందించారు. గత 10 సంవత్సరాలుగా కల్వకుర్తి పట్టణంలో యూత్ ఫర్ సేవా ఆధ్వర్యంలో మట్టి గణపతిని పూజిద్దాం... పర్యావరణాన్ని పరిరక్షిద్దామనే నినాదంతో మట్టి వినాయకుల ప్రాముఖ్యతను వివరిస్తున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా యూత్ ఫర్ సేవా సభ్యులు మాట్లాడుతూ సాంస్కృతి సంప్రదాయాలను గౌరవించడం మన సంప్రదాయమన్నారు. ప్రతి సంవత్సరం ఇలాగే భక్తి శ్రద్ధలతో పండుగలు నిర్వహించుకోవాలన్నారు.మట్టి వినాయకులను ప్రతిష్ఠించిన గణనాథుల నిర్వాహకులను సన్మానించారు.

## సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ఆరోపణలు చేస్తే చట్టపరమైన చర్యలు



**నారాయణపేట ప్రతినిధి,సెప్టెంబరు24 ప్రభాతవార్త:** సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ఆరోపణలు వస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడ తాయని మక్తల్ సిఐ రామ్‌లాల్, ఎస్సై గోకరి, ఉట్కూర్ పోలీస్ స్టేషన్‌లో ఒక ప్రకటనలో తెలిపారు. గణేష్ నిమజ్జనం సమయంలో, మిలాద్ ఉన్ నబి పంగల సందర్బంగా ఎవరైనా వ్యక్తులుగాని, సంస్థలు గాని, ఎవరిపైనగాని తప్పుడు ఆరోపణలు చేసిన, ఇతర మతస్తులను కించపరిచే విధంగా పోస్టులు పెట్టిన అలాగే శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా వాట్సాప్, ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్‌స్ట్రాగ్రాం, యూట్యూబ్ లాంటి సామాజిక మాద్య మాలను వేదిక చేసుకుని తప్పుడు పోస్టులు, గ్రూప్ అడ్మిన్‌లపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయన్నారు. ఇందులో భాగంగా ఆరోపణలకు పాల్పడిన వ్యక్తులపై కేసు నమోదు చేయడంతో పాటు సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ఆరోపణలు చేసేందుకు వినియోగించిన కంప్యూటర్లు, ల్యాప్ టాప్‌లు, హార్డ్ డిస్కులు, సెల్‌ఫోన్లు ట్యాబ్‌లతో పాటు ఇతర ఎలక్ట్రానిక్స్ పరికరాలను స్వాధీనం చేసుకోవడంతో పాటు సాక్ష్యాల సేకరణ, దర్యాప్తులో భాగంగా వీటిని ఫోరెన్సిక్ ల్యాబ్‌కు తరలించబడుతాయని మక్తల్ సిఐ తెలిపారు.

## మట్టి వినాయకుడికి క్షీరాభిషేకం



**దేవరకద్ర,సెప్టెంబరు 24 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలంలో పుట్టపల్లిలో గ్రామంలోని శివాలయంలో ప్రతిష్ఠించిన మట్టి వినాయకుడికి గ్రామస్థులు శనివారం రాత్రి నిమజ్జనం సందర్బంగా క్షీరాభిషేకం పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు.అలాగే వినాయకుడి శోభాయాత్ర నిర్వహించారు.పూజారి మఠం సురేశ్‌స్వామి అధ్వర్యంలో పలు పూజలు నిర్వహించారు.శోభాయాత్రలో యువకులు చేసిన నృత్యాలు అందర్ని అలరించాయి.ప్రసాదపంపిణీ కార్యక్రమాన్ని నిర్వహింంచారు.ఈ కార్యక్రమంలో శివాలయ గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడటానికిగ్రామంలో మట్టి వినాయకుడ్ని ప్రతిష్ఠించడం జరిగిందన్నారు.అనంతరం స్థానిక శివాలయం ముందే ప్రతి ఇంటి నుండి ఒక బిందే నీరు,పాలతో మట్టి వినాయకుడ్ని నిమ జ్జనం చేశారు.ఈ విధంగా నిమజ్జనం తరువాత మరుసటి రోజు అ మట్టి వినాయకుడి మట్టిని తీసుకెళ్ళి తమ పొలాల్లో చల్లుకోవడం గ్రామస్థుల ఆనవాయితీ.అయితే అదే తరహాలో ఈ ఏడాది కూడ ఆ కార్యక్రమాన్ని గ్రామస్థులు భక్తిశ్రద్దలతో నిర్వహించారు.వినాయకుడి లడ్డూను వేలం పాట నిర్వహింగా గ్రామానికి చెందిన తుమ్మల శ్రీనివాస్‌రెడ్డి,మంజుల దంపతులు రూ.47,700లకు పాట పాడి కైవసం చేసుకొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్థులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

**కౌకుంట్లలో వినాయకుడికి పూజలు:** కౌకుంట్ల మండల కేంద్రంలో ఆదివారం గుబ్బరాజు ఇంది వద్ద ప్రతిష్ఠించిన వినాయకుడికి జడ్పీటీసీ గాండ్ల అన్నపూర్ణ శ్రీకాంత్,వైస్ యంపీపీ తుమ్మల సుజాత శేఖర్‌రెడ్డి పూజలు నిర్వహిం చారు.2017-18 బ్యాచ్‌కు చెందిన యువకులు కూడ పూజలో పాల్గొ న్నారు.ఈ సందర్బంగా గుబ్బ రాము అధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.పూజారి కృష్ణమూర్తి అధ్వర్యంలో వినాయకుడికి పూజలు నిర్వహించారు.

# కర్ణాటకలో ఇచ్చిన గ్యారంటీలకే దిక్కు లేదు

- కాంగ్రెస్ పార్టీని నమ్మకండి : నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్24 ప్రభాతవార్త:** కర్ణాటక రాష్ట్రంలో ఇచ్చిన గ్యారంటీలకే దిక్కు లేదు కానీ ప్రస్తుతం తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీలను ఎవ్వరు నమ్మరని ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. గతంలో ఇల్లు ఉండి జీవనోపాధి లేక వలసలు వెళ్లావారమని, నేడు అలాంటి పరిస్థితిని జయించి మన జిల్లాలకు వలసలు వస్తున్నారని ఆయన పేర్కొన్నారు. పదేళ్ల ప్రజా ప్రస్థానంలో మర్రన్న పాదయాత్రలో భాగంగా తాడూర్ మండలంలో చర్ల ఇటిక్యాల, తుమ్మల, సుగుర్ గ్రామాల్లో ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి పదేళ్ల ప్రజా ప్రస్థాన పాదయాత్ర నిర్వహించారు. 2014లో తెలంగాణ రాష్ట్ర కల సాకరమైన తర్వాత కేసీఆర్ సీఎం అయిన తర్వాత చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను చూస్తే వింటే భాగవతం అంతా... చూస్తే రామాయణమంత వుంటదన్నారు. నేడు వ్యవసాయాన్ని పండగ చేశామని, రైతులకు పెట్టుబడి సాయం రైతు బంధు అందిస్తున్నామన్నారు. రైతులు చనిపోతే కారణం లేకుండా గుంట భూమి ఉన్న అక్షరాల రూ.5లక్షల రైతు భీమా అందజేస్తున్నాం. రైతులు వ్యవసాయం చేసుకోవడానికి 24 గంటల నాణ్యమైన కరెంట్, సాగు నీళ్ల, సరైన సమయంలో విత్తనాలు, ఎరువులు అందిస్తున్నామన్నారు. రైతులు పండించిన పంటను వరి కళ్లలో దగ్గరికే వెళ్లి కొనగోలు చేస్తున్నామన్నారు. ఇంటింటికి మిషన్ భగీరథ ద్వారా తాగునీరు అందిస్తున్నామన్నారు. ఒక ఆడబిడ్డ పెళ్లి చేస్తే కళ్యాణలక్ష్మి ద్వారా రూ.1లక్షలు అందిస్తున్నామని, వృద్దులకు 2016, వికలాంగులకు రూ.4016లు అందిస్తున్నామన్నారు.



పాదయాత్రలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో కేఎల్ఐ ద్వారా దాదాపు 80శాతం సాగు నీరు అందిస్తున్నామన్నారు. పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా మిగిలిన 20 శాతం సాగునీరు అందిస్తున్నామన్నారు. రానున్న ఎన్నికల్లో మరోసారి గెలిపిస్తే జిల్లాకు ఇంజనీరింగ్ కళాశాల తీసుకొస్తానన్నారు. అనంతరం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. పాదయాత్రలో అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి పూల మాలలు వేసి నివాళులర్పించారు. పాదయాత్రకు మహిళలు బోనాలతో, గజమాలతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బైకాని శ్రీనివాస్‌యాదవ్, డీసీసీబీ డైరెక్టర్ జక్క రఘునందన్, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలి : అంగన్వాడీలు

**సమ్మెను తక్షణమే విరమించాలని కోరిన మంత్రి నిరంజన్‌రెడ్డి ..**

**స్పష్టమైన హామీ ఇచ్చేవరకు సమ్మె విరమించేది లేదని తేల్చి చెప్పిన అంగన్వాడీలు**

**వనపర్తి క్రైం,సెప్టెంబర్ 24,ప్రభాతవార్త:** న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని అంగన్వాడీ కార్యకర్తలు చేపడుతున్న సమ్మె కొనసాగుతుంది.ఆదివారం మంత్రి నిరంజన్ రెడ్డి కాన్వాయ్‌కి ఎదురుగా వెళ్లి నిరసన తెలిపారు.ఈ సందర్బంగా సిఐటియు జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు అంగన్వాడీల సమస్యలు పరిష్కారించాలని పేర్కొన్నారు. అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కార్మికుల కనీస వేతనం రూ.26వేలు ఇచ్చి,పిఎఫ్ ఈఎస్‌లు సౌకర్యం కల్పించాలని కోరారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.10 లక్షలు ఇవ్వాలని తదితర డిమాండ్లను మంత్రి నిరంజన్‌రెడ్డి దృష్టికి తీసుకెవెళ్లారు.సెప్టెంబర్ 18న తెలంగాణ ఐ సి.డి.ఎస్ మంత్రి సత్యవతి రాథోడ్ ప్రకటించిన రెండు లక్షలు రిటైర్మెంట్ బెనిఫిట్స్,లక్ష రూపాయలకు తగ్గించారని వివరించారు.సమ్మె పట్ల దుష్ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.స్పందించిన మంత్రి నిరంజన్ రెడ్డి మీది న్యాయపరమైన డిమాండ్లను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అంగన్వాడీ కార్యకర్తలు చేపడుతున్న సమ్మెను తక్షణమే విరమించాలని మంత్రి కోరారు.రాష్ట్ర



అంగన్వాడీ కార్యకర్తలతో మాట్లాడుతున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ వచ్చేంత వరకు సమ్మెను విరమించేది లేదని అంగన్వాడీ కార్యకర్తలు తేల్చి చెప్పారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శారద, నారాయణమ్మ, కోశాధికారి రాధ,జిల్లా ఉపాధ్యక్షులు కవిత,భాగ్యలక్ష్మి, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ,సూర్యవంశం రాము,సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు నందిమల్ల రాములు,నాయకులు జ్యోతి,సుమతి,రాధ, రమాదేవి,అంగన్వాడీ టీచర్లు హెల్పర్స్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రుల పర్యటనలను విజయవంతం చేయండి

- దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

**భూత్పూర్,సెప్టెంబర్24,ప్రభాతవార్త:** రాష్ట్ర ఐటి,పురపాలకశాఖ మంత్రి, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారకరామారావు ఈ నెల 29న వనపర్తి జిల్లా పర్యటనను,వచ్చే నెల అక్టోబర్ 4న రాష్ట్ర వైద్య,ఆరోగ్యశాఖ మంత్రి తన్నీర్ హరీశ్‌రావు దేవరకద్ర పర్యటనను విజయవంతం చేయాలని దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఆదివారం ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి తన క్యాంప్ కార్యాలయం భూత్పూర్ మండలం అన్నాసాగర్‌లో ఏర్పాటు చేసిన దేవరకద్ర నియోజకవర్గం ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జెడ్పీ చైర్ పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆల మాట్లాడుతూ మంత్రి హరీశ్‌రావు దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో 100 పడకల ఆసుపత్రికి శంఖుస్థాపన,మదనాపురం మండల కేంద్రంలో డబుల్ బెడ్ ఇళ్లను మంత్రి ప్రారంభిస్తారని,కొత్తకోట మున్సిపల్ కేంద్రంలో 30 పడకల ఆసుపత్రి నిర్మాణానికి,సంకిరెడ్డిపల్లికి బీటీ రోడ్డు నిర్మాణ పనులకు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

శంఖుస్థాపన అనంతరం కొత్తకోట పట్టణంలో భారీ బహిరంగసభ ఉంటుందని,నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు మంత్రుల కార్యక్రమాలకు ప్రజల్ని అధిక సంఖ్యలో తరలించేందుకు ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో భూత్పూర్ మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్ గౌడ్, రైతు బంధు అధ్యక్షుడు కొత్తమొల్గర నర్సింహులు గౌడ్,సత్తూర్ నారాయణగౌడ్,కొత్తకోట నాయకుడు వామన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుడి నిమజ్జనంలో పాల్గొన్న సర్పంచ్ దంపతులు



**దేవరకద్ర,సెప్టెంబరు24 ప్రభాతవార్త:** కౌకుంట్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ యువజన గణేష్ ఉత్సవ కమిటీ కాలనీలో ప్రతిష్ఠించిన వినాయకుడికి సర్పంచ్ స్వప్న కిషన్‌రావు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ యంపీటీసీ పాపిగాని అంజనేయులు,వార్డు సభ్యుడు రవీందర్‌రెడ్డి,నాయకులు కొండన్న,జయన్న,బేరి నాగన్న,బంటు నాటన్నలతో పాటు అంబేద్కర్ యువజన గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. సభ్యులు వెంకటేశ్,వెంకట్‌రాములు,మహేశ్‌ల అధ్వర్యంలో వినాయకుడి నిమజ్జనం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్థులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల సమ్మెకు సంపూర్ణ మద్దతు

**అడ్డాకుల.సెప్టెంబరు 24 ప్రభాతవార్త:** తెలంగాణ అంగన్‌వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియ్ సిఐటియు మహబూబ్‌నగర్ జిల్లా కమిటి ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం సిఐటియు జిల్లా కార్యాలయంలో జరిగింది. దీనికి జిల్లా అధ్యక్షురాలు సరోజ అధ్యక్షత వహించగా జిల్లా కార్యదర్శి పుష్పలత 14 రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్న సమ్మె గురించి ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్బంధ వైఖరి విడనాడాలని డిమాండ్లు పరిష్కరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి సిఐటియు రాష్ట్ర నాయకులు కిల్లిగోపాల్, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు రాములుయాదవ్, ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి సాంబశివుడు సిఐటియు జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురమూర్తి, టిపిఎస్‌కె జిల్లా కన్వీనర్ వి. కురుమూర్తి, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గోనెల రాములు, వరద గాలన్న, మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి విజయవర్ధన్ రాజు, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మాణిక్యంరాజు, మున్సిపల్ యూనియ్ జిల్లా నాయకులు కేశవులు, ఆశావర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి సాధన, సిఐటియు పట్టణ నాయకులు రాజ్‌కుమార్‌లు హాజరై ప్రసంగిస్తూ అంగనవాడి సమ్మె న్యాయ సమ్మతంగా జరుగుతున్న రాష్ట్ర ప్రభుత్వం పచ్చిగా మోసం చేసిందని సమ్మె డిమాండ్లు ఒప్పుకొని పరిష్కరించనందుకే సమ్మె జరుగుతుందని అంగన్‌వాడిలను పర్మినెంట్ చేయాలని కనీస వేతనాలు 26 వేలు ఇవ్వాలని టీచర్‌కు 10 లక్షలు, హెల్పర్లకు 5 లక్షలు గ్రాటిట్యూ చెల్లించాలని చివరి నెలలో సగం జీతం పెన్షన్ ఇవ్వాలని ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేశారు. లేనిచో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను శంకరగిరి మాన్యాలు పట్టించాలని అంగన్‌వాడిలకు బోధించారు. అంగన్‌వాడిల సమ్మెకు కార్మిక సంఘాలు, ప్రజా సంఘాలు రైతు విద్యార్థి యువజన మహిళా సంఘాలు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నాయని వారు తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడి యూనియన్ నాయకులు గౌస్యబేగం, పద్మ, రాజ్యలక్ష్మి, భాగ్య, విజయలక్ష్మి, కవిత, ఈదమ్మ, మీనాకుమారి, జ్యోతి, వరలక్ష్మి, కవిత, ఈదమ్మ, మీనాకుమారి, జ్యోతి,వరలక్ష్మి,సత్యమ్మ తదితరులురౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం సమావేశం ఏకగ్రీవంగా తీర్మాణం ఆమోదించారు. తీర్మాణాల్లో బిఎల్ఓ డ్యూటీలు చేయరాదని ఎన్ని రోజులైనా సమ్మె కొనసాగించాలని డిమాండ్లు సాధించే వరకు సమ్మె విరమించే ప్రసక్తి లేదని బెదిరింపులకు అదరరాదని ఏకగ్రీవంగా తీర్మాణం చేశారు.

## తెలంగాణ ముదిరాజ్ మహాసభ మండల కమిటీ ఎన్నిక

**నారాయణపేట ప్రతినిధి,సెప్టెంబరు24 ప్రభాతవార్త:** మాగనూరు మండలంలో ముదిరాజ్ యువత కమిటిని మండలంలో ఉన్న 16 గ్రామ పంచాయతీల నుండి పెద్ద ఎత్తున మండల కేంద్రంలో సమావేశం ఏర్పాటు చేసి నూతన కమిటిని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కలబంద బసవరాజు, గౌరవ అధ్యక్షునిగా వాకిటి మల్లేష్, ఉపాధ్యక్షులుగా కావలి విష్ణు, బైని రాము, అడవి సత్యారం, అంజప్ప, ప్రధాన కార్యదర్శిగా పి.బాలరాజు,కోశాధికారిగా వర్కూరు ఆంజనేయులు, అమ్మపల్లి బాలకృష్ణ, కార్యదర్శులుగా కెవి. నరసింహ, పోతుల రాములు,జైమణిరం,కమిటి సభ్యులుగా లింగపూల ఆంజనేయులు, సాయికుమార్, తాయప్ప, నీరటి రవితోపాటు 24 మంది సభ్యులతో కమిటిని ఎన్నుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నారాయణపేట ముదిరాజ్ యువత అధ్యక్షుడు నర సింహ ముదిరాజ్, జర్నలిస్టు సంఘం నవీన్‌కుమార్ ముదిరాజ్ పాల్గొన్నారు.

## వండర్ కిడ్‌కు సన్మానం



**మహబూబ్‌నగర్ బ్యూరో,సెప్టెంబరు 24 ప్రభాతవార్త:** ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్సులో చోటు సాధించిన మహబూబ్‌నగర్ జిల్లా దివిటిపల్లి గ్రామానికి చెందిన మధుసూదన్‌రెడ్డి కుమారుడు 22 నెలల సిద్ధార్థరెడ్డి అనే చిన్నారిని మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ అభినందించారు. 22 నెలల బాలుడు 25 రైమ్స్, వారాలు, నెలలు, అక్షరాలు,సంఖ్యలు, పాటలు, శ్లోకాలు వల్లెవేస్తూ రికార్డుల్లోకి ఎక్కిన బాలుడు భవిష్యత్తులో బాల మేధావిగా గుర్తింపు పొందుతాడని జాగ్రత్తగా తీర్చిదిద్దాలని మంత్రి తల్లిదండ్రులకు సూచించారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని మినిస్టర్ క్యాంపు కార్యాలయంలో మంత్రి బాలుడిని మంత్రి సన్మానించారు.

## లడ్డు వేలం రూ. 29,116

### 10వ వార్డులో గణేష్ మండపం వద్ద దక్కించుకున్న సరయు నందిని శంకర్‌గౌడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో,సెప్టెంబరు24 ప్రభాతవార్త:** జడ్చర్ల మున్సిపాలిటీలోని పదో వార్డులో ఏర్పాటు చేసిన మండపం వద్ద ఆదివారం నిర్వహించిన వేలం పాటలో వినాయకుడి లడ్డును రూ. 29 116కు సరయు నందిని శివశంకర్‌గౌడ్ దక్కించుకున్నారు.ఈ సందర్భంగా కమిటి నిర్వాహకులు దంపతులను సన్మానించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మహిళలు దాండియా ఆడి, యువకులు నిర్వహించిన కోలాటాలు, ఉట్టికొట్టే కార్యక్రమంఅందరిని ఆకటు కుంది. కార్యక్రమంలో కౌన్సిలర్లు రాజు, బండ్ల జ్యోతి, నాయకులు బికేర్ నిర్వాహకులు హేమంత్, పవన్ పాల్గొన్నారు.



## కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**ఇటిక్యాల,సెప్టెంబరు24 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను బిజెపి నాయకులు, కార్యకర్తలు గ్రామాలలో పర్యటించి ప్రజలకు తెలియజెప్పాలని అదేవిధంగా పార్టీకోసం నాయకులు,కార్యకర్తలు సమయం కేటాయించాలని పార్టీ బలోపేతం కోసం పని చేయాలని రాష్ట్ర మైనార్టీ మోర్చా కార్యవర్గ సభ్యులు అబ్దుల్లా, మండల పార్టీ అధ్యక్షుడు జగదీశ్‌రెడ్డి కార్యకర్తలకు వివరించారు. ఆదివారం బిజెపి మండల కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి ప్రధానమంత్రి నరేంద్రమోడీ 105వ మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని వారు వీక్షించారు. ఈ సందర్భంగా కార్యకర్తలతో వారు మాట్లాడుతూ పోలింగ్ బూత్‌లలో బూత్ అధ్యక్షులు కష్టపడి పనిచేసి అలాగే పార్టీ గెలుపుకోసం పని చేయాలని త్వరలో జరిగే ఎన్నికల్లో అలంపూర్ నియోజకవర్గంలో బిజెపి జెండా ఎగురవేసే విధంగా ప్రతి ఒక్కరు పని చేయాలన్నారు. కార్యక్రమంలో మండల మహిళా మోర్చా అధ్యక్షురాలుశారద, బిజెపినాయకులు బిసిరెడ్డి, అశోక్, శంకర్‌రెడ్డి,మద్దిలేటి, రవి,జనార్ధన్‌రెడ్డి, రంజిత్‌రెడ్డి పాల్గొన్నారు.

## 9 గ్రామాలకు కొత్త పంచాయతీ భవనాలు మంజూరు

**ఇటిక్యాల,సెప్టెంబరు24 ప్రభాతవార్త:** మండల పరిధిలోని తొమ్మిది పాత గ్రామాలకు కొత్తగా పంచాయతీ భవనాలను నిర్మించేందుకు ప్రభుత్వం మంజూరు చేసింది. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పాత గ్రామ పంచాయతీలో కొత్తగా పంచాయతీ భవనాలను నిర్మించేందుకు గాను ఒక్కో భవనానికి 20 లక్షల రూపాయల నిధులు మంజూరైనట్లు పంచాయతీరాజ్ ఏఈ పాండురంగరావు తెలిపారు. ఇందులో సాతర్ల, షాబాద్,సాసనూల్,ఉదండాపూర్, మునగాల, బట్లదిన్నె, పుటాన్‌దొడ్డి, బీచుపల్లి, పెద్దదిన్నె తొమ్మిది గ్రామాలకు పంచాయతీ భవనాలు నిర్మించేందుకు నిధులు మంజూరయ్యాయని వాటి నిర్మాణాలకు గ్రామ పంచాయతీ తీర్మాణం చేసిపనులు మొదలుపెట్టనున్నట్లు ఎన్నికల నోటిఫికేషన్ వచ్చేలోగా సర్పంచ్‌లు గ్రామ పంచాయతీ కొత్త భవనాల పనులు మొదటపెట్టనున్నట్లు ఏఈ పాండురంగారావు తెలిపారు.

## మన్యంకొండలో ఘనంగా తిరుచ్చిసేవ

**దేవరకద్ర,సెప్టెంబరు24ప్రభాతవార్త:** జిల్లాలోని పేరెన్నికగన్న మన్యంకొండ శ్రీలక్ష్మీవెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం రాత్రి స్వామివారి తిరుచ్చిసేవ పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా స్వామివారు తిరుచ్చిసేవపై స్వామివారిని ఊరేగించారు. ప్రతి శనివారం రాత్రి స్వామివారి తిరుచ్చిసేవ కార్యక్రమాన్ని సాంప్రదాయ రీతిలో నిర్వహిస్తారు. ఈ సందర్బంగా దేవస్థానం గర్భగుడి నుండి దేవ స్థానం ముందున్న రథ మండపం వరకు శ్రీదేవిభూదేవి సమేతంగా స్వామివారి తిరుచ్చిసేవను నిర్వహించారు. పురోహితుల వేధమంత్రాలు,భక్తుల హరి నామశ్చరణ,కాగడాల వెలుతురులో స్వామివారి సేవ ముందుకు కదిలింది. ఈ సేవను చూసి భక్తులు భక్తిపారవశ్యంతో పులకరించిపోయారు. ఈ సందర్బంగా స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు,తదితర పూజలను నిర్వహించారు.అనంతరం స్వామి వారిని మళ్ళి గర్భగుడిలోకి తీసుకెళ్ళారు. అక్కడ వివిధ పూజలను నిర్వహించారు. ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు నిర్వహించారు.

**అలంకరణలో దర్శనమిచ్చిన స్వామివారు:** మన్యంకొండలో తిరుచ్చిసేవ సందర్బంగా స్వామి వారు తిరుచ్చిసేవపై శ్రీదేవిభూదేవి సమేతంగా ఊరేగుతూ అలంకరణలో భక్త కోటికి దర్శనమిచ్చారు. రకరకాల పూలు, బంగారు ఆభరణాలతో స్వామివారిని అలంకరించారు. ఈ సందర్బంగా జిల్లా నలుమూలల నుండి భక్తులు మన్యంకొండకు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్ కుమార్,అళహరి రామకృష్ణ,ఈఓ శ్రీనివాసరాజు, ప్రధాన పూజారులు రాజేశ్,నరసింహ్మయ్య,పాలకమండలి సభ్యులు,పర్యవేక్షకుడు నిత్యానందచారి,సిబ్బంది సుదర్శన్,నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలు అలవార్చుకోవాలి : సర్పంచ్

**మహ్మదాబాద్,సెప్టెంబరు24 ప్రభాతవార్త:** మండల పరిధిలోని గాదిర్యాల్ గ్రామంలోని బిసి కమిటి హాల్ దగ్గర వినాయకుడికి ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు భక్తి శ్రద్ధలను అలవర్చుకోవాలని అలాగే గణేష్ నిమజ్జనంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిమజ్జన వేడుకలు జరుపుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపిటిసి కోట్ల రాములమ్మ, ఉపసర్పంచ్ రామకృష్ణ, రాఘవేందర్‌రెడ్డి, లక్ష్మికాంత్‌రెడ్డి, హనుమయ్య, సిహెచ్ నారాయణ, వెంకటయ్య, అంజిలయ్య, డి.కృష్ణయ్య, వెంకటయ్య,శ్రీనివాసులు, గణేష్ ఉత్సవ కమిటి సభ్యులు తిరుపతయ్య, కె.శ్రీనివాసులు,నర్సింలు, కృష్ణ, శ్రీనివాసులు, శేఖర్, వంశి గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు. మహ్మదాబాద్ మండల పరిధిలోని గాదిర్యాల్ గ్రామంలోని గాదిర్యాల్ గ్రామంలోని బిసి కమిటి హాల్ దగ్గర వినాయకుడికి ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు భక్తి శ్రద్ధలతో మెలగాలని గణేష్ నిమజ్జనంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు పాటించి నిమజ్జన వేడుకలు చేసుకోవాలని తెలిపారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌కు గురై చికిత్స పొందుతూ మహిళ మృతి

**ఇటిక్యాల,సెప్టెంబరు 24 ప్రభాతవార్త:** మండల పరిధిలోని షాబాద్ గ్రామానికి చెందిన బోయ సవరమ్మ (46) అనే మహిళ విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌కు గురై చికిత్స పొందుతూ ఆదివారం సంఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని చాగాపురం గ్రామం 33 కెవి సబ్ స్టేషన్ నుండి షాబాద్ గ్రామానికి విద్యుత్ సరఫరా కొనసాగుతుంది. ఈ నేపథ్యంలోనే ఆదివారం తెల్లవారుజామున 5.30 గం.ల ప్రాంతంలో మహిళ రోజు మాదిరిగా లేచి ఇంటి పనులు చేసుకుంటుండగా బయట ఒక్కసారిగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌కు గురైంది. గమనించిన కుటుంబ సభ్యులు, గ్రామస్తులు వెంటనే ఆమెను చికిత్స కోసం కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. మృతదేహానికి పోస్టుమార్టం అనంతరం గ్రామానికి తరలించగా విద్యుత్ వారి నిర్లక్ష్యం వల్ల ఇదంతా జరిగిందని మృతదేహంతో కుటుంబసభ్యులు, గ్రామస్తులు చాగాపురం సబ్ స్టేషన్ చేరుకుని పొద్దుపోయే వరకు అక్కడే బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఇంత జరుగుతున్న సంబంధిత శాఖ అధికారులు ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సుమారు నాలుగు గంటల పాటు మృతదేహంతో అక్కడై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి వారు తీసుకెళ్లగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల ఘటన జరిగినట్లు నిర్ధారణ అయితే బాధిత కుటుంబానికి ప్రభుత్వం నుండి సహాయం అందే విధంగా చూస్తామని విద్యుత్‌శాఖ అధికారి లెటర్ ద్వారా వారికి హామీ ఇచ్చారు. గ్రామంలో గత 5 రోజులుగా విద్యుత్ ఆర్త్ పనిచేయకపోవడం వల్ల గ్రామంలో ఇండ్ల గోడలకు వస్తువులకు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ చోటు చేసుకోవడం జరుగుతుందని గ్రామంలో మరో వ్యక్తికి చోటు చేసుకుందని అతను ప్రమాదం నుండి బయటపడ్డారని గ్రామస్తులు వాపోతున్నారు. మృతురాలికి ముగ్గురు పిల్లలు ఉన్నారని బాధిత కుటుంబానికి ప్రభుత్వం న్యాయం జరిపించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జెండాలను ఎగురవేద్దాం!

**కోస్గి,సెప్టెంబరు24ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా కొత్తపల్లి మండలం నందిగామ గ్రామంలో ఘనంగా జైభీం జెండా పండుగ కార్యక్రమాన్ని నందిగామ గ్రామ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఎగురవేయడం జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి కొడంగల్ తాలూకా అంబేద్కర్ సంఘాల అధ్యక్షులు రమేష్‌బాబు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో జెండా కార్యక్రమాలు నిర్వహించాలని ప్రతి గ్రామంలో మహనీయుల భావజాలాన్ని ప్రతి గడపకు ప్రతి గుండెకు చేరవేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రథమ పౌరుడు నరెందర్‌రెడ్డి, మద్దూరు మండల అంబేద్కర్ సంఘాల అధ్యక్షులు దాస్, మద్దూరు మండల అడహక్ కమిటి ఇంఛార్జి డేవిడ్, కొత్తపల్లి మండల (ఎవైఎస్) ఇంఛార్జి నరేష్, తాలూకా ప్రధాన కార్యదర్శి గౌరగాళ్ల కృష్ణ, మ్యాతరి కృష్ణ, కాజిపూర్ కృష్ణ, వెంకట్, పొనయ్య, వివిధ గ్రామాల అంబేద్కర్ వాదులు, గ్రామ మహిళలు, పెద్దలు, యువకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# విద్యారంగానికి బిఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట

## తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి

**పెద్దేముల్, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:** విద్యారంగానికి బిఆర్ఎస్ ప్రభుత్వం పెద్ద పీట వేసిందని తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి అన్నారు. ఆదివారం పెద్దేముల్ మండలం కందనెల్లి జీపిఆర్ గార్డెన్‌లో పిఆర్‌టియుటిఎస్ వికారాబాద్ జిల్లా యూనియన్ అధ్వర్యంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై, 25 సంవత్సరాలు సర్వీసు పూర్తి చేసుకున్న 129 మంది ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రోహిత్‌రెడ్డి మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. తాండూరులో పిఆర్‌టియు భవన నిర్మాణానికి కృషిచేస్తానని అన్నారు. నర్సింగ్ కళాశాల కోసం రూ. 25 కోట్లు మంజూరు చేసినట్లు చెప్పారు. పిఆర్‌టియు అంటే ఉపాధ్యాయ సంఘాలను అతి పెద్ద సంఘంగా ఎన్నో దశాబ్దాల నుంచి ప్రఖ్యాతి గాంచిందని అన్నారు. విద్యార్థులకు ఉచిత బస్ పాసులను అందిస్తున్నామని గుర్తుచేశారు. పిఆర్‌టియుటిఎస్ సమస్యలను ముఖ్యమంత్రి కేసిఆర్ దృష్టికి తీసుకెళ్తానని హమి ఇచ్చారు. మీ ఆశీర్వాదాలు గౌరవ ముఖ్యమంత్రిపైన, తన పైన ఉండాలని, వచ్చె ఎన్నికలలో బిఆర్ఎస్‌కు ఓటు వేసి సత్తా చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు ప్రెసిడెంట్ కడియాల చంద్రశేఖర్, సెక్రటరి అమర్‌నాథ్, గౌరవ అధ్యక్షులు వెంకట్‌రాంరెడ్డి, మాజీ రాష్ట్ర అధ్యక్షులు చెన్నకేశవరెడ్డి, మాజీ ఎమ్మెల్యే పూల రవిందర్, మండల పిఆర్‌టియు అధ్యక్షులు రాజశేఖర్, ప్రధానకార్యదర్శి నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి

## చెరువులో ఈతకు వెళ్ళి వ్యక్తి మృతి

### పెద్దేముల్ ఎస్ఐ కాశీనాథ్

**పెద్దేముల్, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:** తాగిన మైకంలో చెరువులో ఈతకు వెళ్ళి ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన పెద్దేముల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం చోటుచేసుకుంది. ఎస్ఐ కాశీనాథ్ తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దేముల్ గ్రామానికి చెందిన ఎర్ర శ్రీనివాస్ ( 32) కూలీ పనులు చేసుకుంటు జీవనం సాగించేవారు. ఈ క్రమంలో శనివారం ఎర్ర శ్రీనివాస్, బ్యాగరి సురేష్, బ్యాగరి రాములు, బైండ్ల శ్రీను నలుగురు వ్యక్తులు పనిమీద తాండూరుకు వెళ్ళి తిరిగి వస్తుండగా మార్గమధ్యములో మద్యం సేవించి మంబాపూర్ మీదుగా వస్తుండగా మంబాపూర్ శివారులో గల మంబాచెరువు వద్ద మృతుడు శ్రీనివాస్ స్నానం చేయడానికి తాగిన మైకంలో ఈత కొడుతు అందరు చూస్తుండగానే ప్రమాదావశాత్తు నీట మునిగి గల్లంతయ్యాడు. పోలీసుల సహకారంతో ఆదివారం ఉదయం చెరువులో గాలించి శ్రీనివాస్ మృతదేహన్ని వెలికితీశారు. ఇట్టి విషయమై మృతుడి బార్య శశికళ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు.

## కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలకు ఏ కష్టమొచ్చిన పార్టీ తరపున ఆదుకుంటాం

### ఏ బ్లాక్ అధ్యక్షులు లొంక నర్సిములు


ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

**పెద్దేముల్, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:** కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలకు ఏ కష్టమొచ్చిన పార్టీ తరపున ఆదుకుంటామని ఏ బ్లాక్ అధ్యక్షులు లొంక నర్సిములు అన్నారు. ఆదివారం పెద్దేముల్ మండలంలోని కందనెల్లి, కందనెల్లితాండా, గోపాల్‌పూర్ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ కమీటిలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా లొంక నర్సిములు మాట్లాడుతూ హమీల అమలులో బిఆర్ఎస్ ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. తాండూరు గడ్డ కాంగ్రెస్ అడ్డ అని రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ జయభేరి మోగించడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. కార్యకర్తలు ఎవరు కూడా అధైర్యపడవద్దని, పార్టీ తరపున అండగా ఉంటామని భరోసా కల్పించారు. కాంగ్రెస్‌కు పట్టం కట్టడానికి ప్రజలు సిద్దంగా ఉన్నారని, అందుకు కార్యకర్తలు కలిసి కట్టుగా కృషిచేయాలని పిలుపునిచ్చారు. రెగొండి గ్రామంలో అనారోగ్యంతో మృతిచెందిన కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి రూ. 5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ యంపిపి మధులత శ్రీనివాస్‌చారీ, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పెంద్యాల ప్రవీన్‌కుమార్ గుప్తా, న్యాయవాది ఎల్లారెడ్డి, మాజీ సర్పంచ్ అంపల్లి లక్ష్మి, డివైనర్సిములు, ఆనందచారీ, రాము నాయక్, లంక రాములు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటసాయినగర్ గణపతికి పూజలు..అన్నదానం


చౌదరిగూడ వెంకటసాయినగర్‌లో గణనాథుని పూజలో పాల్గొన్న సర్పంచ్ రమాదేవి రాములుగౌడ్

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడ పంచాయతీ పరిధిలోని వెంకటసాయినగర్ పేజ్-1 కాలనీలో ఆదివారం వినాయకమండపం ఆవరణలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కాలనీ అధ్యక్షులు గుర్రాల పార్థీవరెడ్డి ఆహ్వానం మేరకు సర్పంచ్ బైరు రమాదేవి రాములుగౌడ్ విచ్చేసి విఘే స్నేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణేశ్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వెంకటసాయినగర్‌పేజ్-1 కాలనీలో ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణపతి మండపం వద్ద అన్నదానం నిర్వహించారు. సర్పంచ్ రమాదేవి రాములుగౌడ్‌తో పాటు నాయకులు విచ్చేసి గణనాథునికి పూజలు చేయగా కాలనీ అధ్యక్షులు పార్థీవరెడ్డి వారిని శాలువాలతో సన్మానించగా అన్నదానం ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఎంపిటిసి పులకంటి భాస్కర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ బైరు రాములుగౌడ్, ఉపసర్పంచ్ కుర్ర మహేం దర్‌గౌడ్, వార్డుసభ్యులు బైరు లక్ష్మణ్‌గౌడ్, మంచాల సుధాకర్, నాయకులు పాలడుగు సందీప్‌రెడ్డి, మంచాల క్రాంతికుమార్, కాలనీ ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, పన్నాల పూలమ్మ, ప్రధానకార్యదర్శి అజ్మీర్‌మాల్యా, కార్యవర్గసభ్యులు రాజారాం, రాంమూర్తి, ఆనంద్, వీరగోని శ్రీకాంత్‌గౌడ్, ఉదయ్‌కుమార్, నాగరాజు, సుధాకర్, మహిళలు పాల్గొన్నారు.

## లక్ష్మాపూర్‌లో మున్నూరుకాపు సంఘానికి 3లక్షల ఆర్థిక సహాయం

**శామీర్‌పేట, సెప్టెంబరు 24: ప్రభాతవార్త**

లక్ష్మాపూర్ గ్రామ మున్నూరుకాపు సంఘం భవన నిర్మాణం అసంపూర్తిలో ఉండటంతో నిర్మాణం పూర్తి కోసం ఆ సంఘం సభ్యులకు తీన్మార్ మల్లన్న 3లక్షల రూపాయల నగదు ఆర్థిక సహాయంను అందజేశారు. ఆదివారం మూడుచింతలపల్లి మండలం లోని లక్ష్మాపూర్ గ్రామ మున్నూరుకాపు సంఘంకు ఆయన ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన కార్యాలయం ఫీర్జాదిగూడకు వెళ్లి కలిసి ఆర్థిక సహాయంను మున్నూరుకాపు సంఘం సభ్యులు అందుకున్నారు. సాటి వారికి సాయం చేయటం సంతృప్తిగ ఉందని, ప్రజాసేవకే తన జీవితం అంకితమని తీన్మార్ మల్లన్న పేర్కొన్నట్లు వారు తెలిపారు. దీనిలో మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు ఎల్ దయానంద్‌పటేల్, సంఘం నాయకులు జైహింద్‌పటేల్, సింగం నర్సింగ్‌రావు, సంఘం ప్రధాన కార్యదర్శి క్యాతం రవి, సింగం పవన్‌కుమార్, కవాడి రవి, వి.వేణుగోపాల్, సింగం భాస్కర్, సింగం రాకేశ్, తదితరులు పాల్గొన్నారు.


అపూర్వ సమ్మేళన కార్యక్రమంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

## ఉల్లాసంగా... ఉత్సాహంగా..

### ఘనంగా పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**తాండూరు, సెప్టెంబరు 24, ప్రభాతవార్త :** తాండూరు పట్టణంలోని శ్రీసరస్వతి శిశుమందిర్ పాఠశాల పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమం ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. 1994-95 బ్యాచ్ పదవతరగతి విద్యార్థులు 29ఏళ్ల తురువాత కలుసుకోని తమ చిన్న నాటి పాఠశాల జ్ఞాపకాలతో ఉల్లాసంగా.. ఉత్సాహంగా... గడిపారు. ఈ అపూర్వ సమ్మేళనం కార్యక్రమానికి పూర్వ విద్యార్థులంతా పెద్ద ఎత్తున తరలివచ్చారు. వివిద హోదాల్లో స్థిరపడి కొన్ని సంవత్సరాల తరువాత వారంతా చదువుకున్న పాఠశాలలో చేసిన చిలిపి చేష్టలను గుర్తు చేసుకున్నారు. తమ చిన్న నాటి జ్ఞాపకాలను నెమరేసుకుని ఆనందంగా గడిపారు. చదువుకున్న రోజుల్లో చేసిన అల్లర్లు... నేర్చుకున్న సంస్కృతి, ప్రస్తుతం చేస్తున్న హోదాలను చర్చించారు. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలతో ఆడిపాడారు. ఈ సందర్బంగా తాము చదువుకున్న పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామని వారు పేర్కోన్నారు. అదేవిధంగా తమతో పాటు చదువుకుని నిరుపేదలుగా ఉన్న తోటి వారికి తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు విశ్వనాథ్, బ్రహ్మచారీ, అరవింద్, ప్రవీణ్‌గౌడ్, నాగారం శ్రీశైలం, సాయినాథ్, శ్రీధర్‌పంతులు, రవీందర్‌రెడ్డి, ప్రకాష్, నరిహరి, మల్లికార్జున్, మధుసూధన్‌రెడ్డి, రాఘవేందర్, రామ్మోహన్, జగన్నాథ్‌రెడ్డి, హరిబాబు, పురుషోత్తంరెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, నరేందర్, విజయలక్ష్మి, నాగలక్ష్మి, అనిత, కృష్ణవేణి, వీణామాధురి తదితరులు పాల్గొన్నారు.

## సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో 13 విడతల్లో వాహనాల వెలంలో రూ.6కోట్ల 75 లక్షలు ఆదాయం

### -సైబరాబాద్ కమిషనర్ స్టీఫేన్ రవీంద్ర వెల్లడి

**చేవెళ్ళ, సెప్టెంబరు 24, ప్రభాతవార్త**

సైబరాబాద్ కమీషనరేట్ పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్‌లల్లో వివిధ కేసులల్లో పట్టుబడిన వాహనాలను 13 విడతల్లో వేలంలో రూ.6కోట్ల 75 లక్షల రూపాయల ఆదాయం సమకురిందని సైబరాబాద్ కమీషనర్ స్టీఫేన్ రవీంద్ర వెల్లడించారు. వివిధ కెసులల్లో పట్టుబడిన 12000 వాహనాలకు వేలం పాట నిర్వహించామని తెలిపారు. సైబరాబాద్ కమీషనరేట్ పరిధిలో 5750 వాహనాలకు సంబందించ మూడు నోటీసులు కూడ జారీ చేశామని, త్వరలో అట్టి వాహనాలను కూడ వేస్తామని తెలిపారు. మరో 4500 వాహనాలు వివిధ పోలీస్ స్టేషన్ స్టేషన్‌లో ఉన్నాయని, వాటికి సంబందించిన వాహనాల నోటీసులు జారీ చేశామన్నారు. వాహనాలకు సంబందించిన వివరాలను డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.సైబరాబాద్‌పోలీస్.జిఓవి.ఇన్‌ను వెబ్‌సైట్‌లో పోందుపరిచామని, అభ్యంతరాలు ఉన్న వాహనదారులు ఆరు నెలల లోపల తమ వాహనాలకు సంబందించి ధ్రువీకరణ పత్రాలతో సంబందిత పోలీస్ స్టేషన్ అధికారులను సంప్రదించాలన్నారు. మరిన్ని వివరాలకు ఆర్ఐ ఎంటిఓ-2 ఎన్.వీరాలింగం పోన్ నబంర్ 9490617317ను సంప్రదించాలన్నారు.

## గ్రామీణ యువతలో క్రీడా స్ఫూర్తిని నింపాలి

### -కొడిపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యెల్లుగారి శ్రీనివాస్‌రెడ్డి

**కొల్చారం, సెప్టెంబర్24 ప్రభాతవార్త:** గ్రామీణ యువతలో క్రీడా స్ఫూర్తిని నింపాలని కొడిపల్లి డివిజన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యెల్లుగారి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని రంగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఈ నెల 25, 26వ తేదీల్లో ఎస్‌జీఎఫ్ జిల్లా కబడ్డీ టౌర్నమెంట్ కమ్ సెలక్షన్స్ 203-24 అండర్ 14, అండర్ 17 బాలబాలికలకు నిర్వహించనున్నారు. ఈ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్‌కు కొడిపల్లి డివిజన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యెల్లుగారి శ్రీనివాస్‌రెడ్డి స్పాన్సర్‌గా ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కబడ్డీ టౌర్నమెంట్‌కు ముఖ్య అతిథిగా టీపీసీసీ ఉపాధ్యక్షులు గాలి అనిల్ కుమార్ విచ్చేసి ప్రారంభించనున్నట్లు తెలిపారు. యువకులు, పెద్దలు అందరూ అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## గణనాథునికి ఘనంగా వీడ్కోలు

**కొల్చారం, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కొల్చారంతో పాటు వినాయక చవితిని పురస్కరించుకొని ఆదివారం భజరంగ్ బలి గణేష్ మండలం ఆధ్వర్యంలో ఏడు రోజుల పాటు ప్రతి రోజు నిత్యపూజలు చేసి ఆఖరి రోజున బ్యాండు మేళాలతో గణనాథునికి ఘనంగా వీడ్కోలు పలికారు. అనంతరం కొల్చారంలోని కోతుల చెరువులో వినయకుడిని నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో బస్టాండ్ సమీపంలో కానీల మహిళలు, యువకులు, అక్కడి గల్లీ వారు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ నిమజ్జన కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ మహమ్మద్ గౌస్ పాల్గొని మాట్లాడుతూ నిమజ్జనంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. చెరువు వద్ద నిమజ్జనం చేసే సమయంలో పిల్లులు జాగ్రత్తగా ఉండాలని, విద్యుత్ విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. మద్యం సేవించవద్దని తెలిపారు. శాంతియుతంగా నిమజ్జనం నిర్వహించుకోవాలని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి కరెంటు ఉమాదేవి రాజాగౌడ్, జయంతి, ఈశ్వరి, లీల, కవిత, మాధవి, సుష్మ, శివకుమార్‌గౌడ్, అనిల్ కుమార్, లక్ష్మీనారాయణ, సత్యనారాయణ, సభ్యులు అందరూ పాల్గొన్నారు.

## మోడల్ మున్సిపాలిటీగా బొల్లారం

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

**పటాన్‌చెరు, సెప్టెంబరు 24, ప్రభాతవార్త :** 60 కోట్ల రూపాయల నిధులతో బొల్లారం మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నామని పటాన్‌చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. ఆదివారం బొల్లారం మున్సిపల్ పరిధిలోని వివిధ వార్డులలో ఆరు కోట్ల నాలుగు లక్షల రూపాయల నిధులతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పరిపాలన వికేంద్రీకరణ చేయాలన్న సమున్నత లక్ష్యంతో సీఎం కేసీఆర్ పటాన్చెరు నియోజకవర్గంలో మూడు కొత్త మున్సిపాలిటీలను ఏర్పాటు చేశారని గుర్తు చేవారు. ప్రతి మున్సిపల్ అభివృద్ధికి నేటి వరకు 60 కోటలన రూపాయలు నిధులు వెచ్చిస్తూ సమగ్ర అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిచామని తెలిపారు. ప్రతి కాలనీలో సీసీ రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు నిర్మిస్తూ మిషన్ భగీరథ మంచినీటి నల్ల కనెక్షన్లు అందిస్తున్నామని తెలిపారు. వీటితో పాటు పూర్తి పారదర్శకతతో అవినీతి లేకుండా పరిపాలన అందిస్తున్నామని తెలిపారు. బొల్లారం మున్సిపల్ పరిధిలో దేశంలోని వివిధ రాష్ట్రాల ప్రజలు ఉపాధి నిమిత్తం జీవనం కొనసాగిస్తున్నారని, వారందరూ తెలంగాణ బిడ్డలేనని అన్నారు. నూతన మున్సిపల్ కార్యాలయం నిర్మాణం కోసం నాలుగు కోట్ల రూపాయల నిధులు కేటాయించినట్లు తెలిపారు. త్వరితగతిన ఆధునిక వసతులతో కార్యాలయాన్ని నిర్మించనున్నట్లు తెలిపారు. ప్రజలు పనిచేస్తున్న ప్రభుత్వాన్ని ఆదరిస్తారని, ప్రతిపక్షాలు ఎన్ని విమర్శలు చేసినా అవి ఆశీర్వాదాలనీ అన్నారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మెన్ రోజా బాల్‌రెడ్డి, సీనియర్ నాయకులు కౌన్సిలర్ చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


అలూరు గ్రామానికి చేందిన చెనిగల్ల నర్సింలు వైద్యం కోసం రూ.లక్ష రూపాయలను అర్థిక సహయం అందజేసిన చేవెళ్ల గ్రామానికి చేందిన వైద్యుడు మల్గారి వైభవ్‌రెడ్డి

## మానవ సేవనే... మాదవ సేవా..

### -బోధకాల వ్యాధిగ్రస్తుడికి రూ.లక్ష ఆర్థిక సాయం

**చేవెళ్ళ, సెప్టెంబరు 24, ప్రభాతవార్త**

మానవ సేవనే..మాదవ సేవా..అంటూ తోటివారికి సాయం చేయడం అలవరుచ్కోవాలని చేవెళ్ల గ్రామానికి చేందిన వైద్యుడు మల్గారి వైభవ్‌రెడ్డి అన్నారు. గత కొద్ది రోజులుగా బోధకాల వ్యాధితో బాదపడుతున్న చేవెళ్ల మండలం అలూరు గ్రామానికి చేందిన చెనిగళ్ల నర్సింలుకు వైద్యం నిమిత్తం చేవెళ్ల ఎంపిపి విజయలక్ష్మి రమణారెడ్డి తనయుడు వైద్యుడు మల్గారి వైభవ్‌రెడ్డి రూ.లక్ష రూపాయలను అందజేశారు. ఈ సందర్భంగా చేవెళ్ల గ్రామానికి చేందిన వైద్యుడు మల్గారి వైభవ్‌రెడ్డి మాట్లాడుతూ దీర్ఘకానిక వ్యాదులతో బాదపడుతన్న వారికి తన వంతు సాయం అందజేస్తామన్నారు. వైద్యం చేయించుకునే స్దితిలో లేని నిరుపేద ప్రజలకు తనకు తోచిన సాయం అందించేందుకు నిరంతరం ముందుంటామన్నారు. మానవత్వంతో సాయం చేసేందుకు ఎవరైన దాతలు ఉంటే ముందుకు రావాలన్నారు. బోదకాల వ్యాదితో బాదపడుతున్న నర్సింలు చికిత్సకు అర్థిక సహయంను పోన్‌పే,గూగుల్ పే చేయాల్సిన నంబర్ 8106454627కు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు మల్గారి రమణారెడ్డి, అలూరు ఎంపిటిసిలు వడ్ల నరేందర్‌చారి, గోపులారం యాదమ్మ, పరిగి నర్సింలు, రైత సమన్వయ అద్యక్షుడు కొండకల్ అంజనేయులు, టిఆర్ఎస్ యూత్ మండల అద్యక్షుడు తోట చంద్రశేఖర్, నాయకులు అవుసుల రవికుమార్‌చారి, గ్రామస్తులు తదితరులు పాల్గోన్నారు.

## విఘ్నేశ్వరుని పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

**మెదక్ అర్బన్, సెప్టెంబర్24 ప్రభాతవార్త:**

మెదక్ పట్టణంలోని శాంతినగర్, వాసవినగర్ కాలనీల్లో ప్రతిష్ఠించిన వినాయకులను ఆదివారం మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. విఘ్నేశ్వరుడు అందరిని చల్లగా చూడాలని కోరుకున్నట్లు తెలిపారు. భక్తిశ్రద్ధలతో నిమజ్జన కార్యక్రమాలు జరుపుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డిని మహిళలు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, మెదక్ వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు జగపతి, జెడ్పీ వైస్ చైర్ పర్సన్ లావణ్యరెడ్డి, నాయకులు రామకృష్ణ, మదుసూదన్‌రావు, శంకర్, కొండ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డిని కలిసి జహంగీర్ హుస్సేన్

**శివ్వంపేట, సెప్టెంబర్24 ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతుందని, అధికారంలోకి రావడం ఖాయమని అఖిల భారత ఓబీసీ, మైనార్టీ సెల్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సయ్యద్ జహంగీర్ హుస్సేన్ అన్నారు. ఆదివారం ఆయన శివ్వంపేటకు వచ్చిన సందర్భంగా మాట్లాడుతూ కర్ణాటక తరహాలో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని, రేవంత్‌రెడ్డి నాయకత్వంలో అధికారంలోకి తప్పకుండా వస్తుందని ఆయన అన్నారు. నేను అను సయ్యద్ జహంగీర్ హుస్సేన్ చాలా సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి సేవలు అందిస్తున్నానని, గతంలో పనిచేసిన కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రులు, మంత్రులు, ఎమ్మెల్యేలకు ముఖ్య అనుచరుడిగా ఉన్నానని ఆయన గుర్తు చేశారు. రానున్న అసెంబ్లీ ఎన్నికలకు దాదాపు అందరు అభ్యర్థుల పేర్లు ఖరారయ్యాయని, అభ్యర్థుల విజయం కోసం తాను శాయశక్తులా కృషి చేస్తానని అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానవర్గం ఏ అభ్యర్థికి బీఫారం ఇచ్చినా తన వంతు సహకారం తప్పకుండా అందిస్తానన్నారు. తాను కాంగ్రెస్ పార్టీని ఎట్టి పరిస్థితుల్లో వీడనని జహంగీర్ హుస్సేన్ తెలిపారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, రేవంత్‌రెడ్డిల నాయకత్వంలో పని చేస్తానని ఆయన స్పష్టం చేశారు.

## జెడ్పీటీసీ మహేష్‌గుప్తను అభినందించిన మంత్రి హరీష్‌రావు

**శివ్వంపేట, సెప్టెంబర్24 ప్రభాతవార్త:**

ప్రతినిత్యం ప్రజల్లో కలిసి ఉంటూ ప్రభుత్వ పథకాల అమలును తెలియజేయడమే కాకుండా తన కష్టార్జితంతో సంపాదించిన ఆస్తిలో భాగంగా పేద ప్రజలకు ఆర్థికంగా ఆదుకుంటున్న జిల్లా పరిషత్ ఆర్థిక ప్రణాళిక సఘం సభ్యులు, శివ్వంపేట జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్తను రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు ప్రత్యేకంగా అభినందించారు. జెడ్పీటీసీ సభ్యులు మహేష్‌గుప్త రాష్ట్ర మంత్రి హరీష్‌రావును ఆదివారం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా మహేష్‌గుప్త మంత్రి హరీష్‌రావుతో కాసేపు ముచ్చటించారు. శివ్వంపేట మండలం మరింత అభివృద్ధి కోసం సహకరించాలని మహేష్‌గుప్త మంత్రి హరీష్‌రావుకు విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ త్వరలో శివ్వంపేటకు వస్తానని, తనవంతు పూర్తి సహకారం అందిస్తానని మహేష్‌గుప్తకు హామీ ఇచ్చారు. వెనుకబడిన వర్గాలకు బీసీ బంధు, మైనార్టీలకు మైనార్టీ బంధు మండలంలోని అన్ని గ్రామాలకు ఈ పథకాలు అమలు చేయాలని మంత్రి హరీష్‌రావుకు మహేష్‌గుప్త విజ్ఞప్తి చేశారు.

## వినాయక నిమజ్జన ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో శాంతియుతంగా నిర్వహించుకోవాలి

**కొల్చారం, సెప్టెంబర్24 ప్రభాతవార్త:** వినాయక నిమజ్జన ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో శాంతియుతంగా నిర్వహించుకోవాలని, మండపాల నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని కొల్చారం ఎస్ఐ మహమ్మద్ గౌస్ అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన కొల్చారం గ్రామంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో వినాయక మండపాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మహమ్మద్ గౌస్ మాట్లాడుతూ ఈ నెలల 28న నిర్వహించే గణేష్ నిమజ్జన ఉత్సవాలను సంప్రదాయ పద్ధతిలో శాంతియుతంగా జరుపుకోవాలన్నారు. విద్యుత్ ప్రమాదాలు చోటుచేసుకోకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమం లో వినాయక మండపాల నిర్వాహకులు జూలకంటి సంగమేశ్వర్, చౌరిగారి చిన్నరాములు, చౌరిగారి అంజయ్య, వడ్ల ప్రభాకర్, తిమ్మన్నగారి ఆంజనేయులు, నేరెళ్ల చంటయ్య, కరెంటు రాజాగౌడ్, రామస్వామి, మెతుకు విజయ్, నింగోళ్ల చెన్నయ్య, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

**పెద్దశంకరంపేట, సెప్టెంబర్24 ప్రభాతవార్త:** ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం పెద్దశంకరంపేటలో ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం కింద మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. కమలాపూర్ గ్రామానికి చెందిన యేసయ్యకు 20 వేల రూపాయలు, వీరోజిపల్లి గ్రామానికి చెందిన ప్రభాకర్‌కు 60 వేలు, మల్లయ్యకు 32 వేలు, మూసాపేట గ్రామానికి చెందిన మంజులకు 12 వేల రూపాయలు, పెద్దశంకరంపేటకు చెందిన కవితకు 10 వేల రూపాయలు, గోపని వెంకటాపూర్ గ్రామానికి చెందిన రామమ్మకు 42 వేల రూపాయల చెక్కులను అందజేశారు. ఎంపీపీ జంగం శ్రీనివాస్, మండల బీఆర్ఎస్ పార్టీ అ ధ్యక్షులు మురళీ పంతులు, ఎంపీటీసీ వీణ సుభాష్‌గౌడ్ పాల్గొన్నారు.



## రూ.1.65 లక్షలకు లడ్డు వేలం

**శంకర్‌పల్లి, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:** శంకర్‌పల్లి మండల పరిధిలోని పరివేద గ్రామంలో నెలకొల్పిన వినాయకుని యువసేన యూత్ వారు వేలం పాటలో లడ్డును రూ.1.65 లక్షలకు గుర్రాల భరత్‌రెడ్డి, శ్రావణ్, సుబ్బారెడ్డిలు కైవసం చేసుకున్నారు.

## వినాయకుని శోభాయాత్రలో చిన్నారులు



**శంకర్‌పల్లి, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:** శంకర్‌పల్లి హనుమాన్ నగర్ కాలనీలోని గండేటి గాయత్రి, స్నేహ బృందం ఆధ్వర్యంలో విఘ్నేశ్వరునికి భక్తి భావాలతో పూజలు చేసి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా నిర్వహించిన శోభాయాత్రలో చిన్నారులు సందడి చేశారు. నిమజ్జనోత్సవాన్ని అందరు సంఘటితంగా నిర్వహించారు. స్వామి వారి కృపకు పాత్రులయ్యారు.

## ఎదులాబాద్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులుగా బాలరత్నం ఎన్నిక


ఎన్నికైన ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గం

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్ గ్రామ ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ముదిరాజ్ సంఘం భవనంలో ఆదివారం జరిగిన ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గూడెపు నర్సింగ్‌రావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో సభ్యులు చర్చించి ఏకగ్రీవంగా గ్రామ నూతన కమిటీని ఎంపిక చేశారు. ఎదులాబాద్ గ్రామ ముదిరాజ్ సంఘం నూతన అధ్యక్షులుగా చిర్ర బాలరత్నం ముదిరాజ్ ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. ఉపాధ్యక్షులుగా కందుల పాండు, ఈగల పెద్ద మల్లేశ్, ప్రధాన కార్యదర్శిగా కందుల రామక్రిష్ణ, సహాయ కార్యదర్శులుగా జవ్వాజి రమేశ్, కొర్ని బాలేష్‌బాబు, కోశాధికారిగా కొత్తన్‌ఫోన్ చిరంజీవి, ఉదారి మహేశ్, ఆర్గనైజర్లుగా పూల నాగులు, పెద్ద లింగం, కార్యవర్గసభ్యులు నర్ర బాలయ్య, శ్రీరామ్ శ్రీరాములు, పసుమాల రాములు, తలారి బాలయ్య, శామంతుల శ్రీరాములులు ఎన్నికయ్యారు. ఈసందర్భంగా నూతన కార్యవర్గాన్ని శాలువాలతో సన్మానించారు. సంఘం మాజీ అధ్యక్షులు, సలహాదారులు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మికులను పర్మనెంట్ చేయాలి

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త:** గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులను పర్మనెంట్ చేసి జిఓ 60 ప్రకారం కనీస వేతనాలు ఇవ్వాలని సీఐటియు మండల కార్యదర్శి ఎస్.సభిత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడ గ్రామపంచాయతీ కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్మికులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. సమ్మె విరమిస్తే డిమాండ్లను పరిష్కరిస్తామని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి దయాకర్‌రావు హామీ ఇచ్చి విస్మరించడం సిగ్గుచేటన్నారు. మండలంలోని పది గ్రామపంచాయతీల కార్మికులు కలసి అందోళన నిర్వహించారు. కార్మికుల సమస్యలను తీర్చాలని ఈనెల 25 వతేదీ లోగా సంతకాల సేకరణ జరిపి మద్దతు కూడదామని తెలిపారు. ఈకార్యక్రమంలో రవి, రాజు, బిక్షపతి, మహేశ, ఎల్లమ్మ, అంజమ్మ, యాదమ్మ, సుజాత, శోభ, లావణ్య, విజయమ్మ, లక్ష్మి, సత్తెమ్మ, పద్మ, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పేపర్ లీక్‌లతో దేశంలోనే తెలంగాణ నెంబర్‌వన్

**షాబాద్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త :**

పేపర్ లీక్‌లతో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం నెంబర్‌వన్‌గా నిలిచిందని బీజేవైఎం రాష్ట్ర స్వచ్ఛభారత్ సెల్ కన్వీనర్ రాములు అన్నారు. ఆదివారం షాబాద్ మండల కేంద్రంలో బీజేవైఎం షాబాద్ మండల అధ్యక్షులు దాదె మహేష్ ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమానికి బీజేవైఎం రాష్ట్ర స్వచ్ఛభారత్ సెల్ కన్వీనర్ రాములు హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... దేశంలోనే ఎక్కడ లేని విధంగా పేపర్ లీక్‌లతో పరీక్షల రద్దులతో తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో నిలిచిందన్నారు. గ్రూప్-1, ఇతర ప్రశ్నాపత్రాలను అమ్ముకోవడానికి ప్రయత్నించి లక్షలాది మంది నిరుద్యోగుల జీవితాలను రోడ్డున పడేసేందన్నారు. అనేక ఉద్యమాలతో ప్రభుత్వంపై ఒత్తిడి తేవడం వల్ల పరీక్షలను రద్దు చేసిందన్నారు. రెండవసారి నిర్వహించిన గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహణలో బయోమెట్రిక్ వివరాలు, హాల్ టికెట్ నెంబర్ లేకుండా ఓఎంఆర్ షీట్ ఇచ్చి ఆ సైంటిఫిక్ పరీక్ష నిర్వహించడంతో పలువురు అభ్యర్థులు న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో రెండవ సారి గ్రూప్-1 రద్దు కావడం జరిగింది. దీనికి బాధ్యత వహిస్తూ సీఎం కేసీఆర్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బీజేవైఎం జిల్లా కార్యదర్శి మహేందర్, జిల్లా కార్యవర్గ సభ్యులు విష్ణు, రఘు, విక్రమ్, ప్రవీణ్, శ్రీశైలం, శ్రీను, రమేష్ తదితరులు ఉన్నారు.


మాట్లాడుతున్న బీజేవైఎం నాయకులు